neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

తెలుగు దిన పత్రిక

NEELAGIRI VARTHA TELUGU DAILY

తెలంగాణ ఎడిటర్ : గుంటోజి విష్ణుమూర్తి, 12 మంగళవారం మే 2026 సంపుటి : 15 సంచిక :359 పేజీలు 12 వెల : 5/-


## జవాబుదారీదనం లేని ప్రధాని ప్రసంగం




**న్యూఢిల్లీ,మే11నీలగిరి వార్త:**

కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విమర్శలు మండిపడ్డారు. తెలంగాణ సభలో మోదీ చెప్పినవి ప్రబోధాలు కావని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు అని అన్నారు.

# ప్రవేట్ హాస్పిటల్లో చనిపోతే చాలు "సెటిల్ మెంట్







### యశోద కృష్ణ హాస్పిటల్ లో ఘటన....

### ఐఎంఏ సభ్యుల...

### అహంకారం వ్యాఖ్యలు..

### కార్పొరేటర్ లతో సెటిల్మెంట్లు..

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోవైద్యం వికటించి మహిళ మృతి చెందిందంటూ బంధువుల నిరసన రెండురోజులుగా కుటుంబ సభ్యులతో ఆస్పత్రి యాజమాన్యం సంప్రదింపులు రాజీ రూ. 7లక్షలకు ఒప్పందం. తెరవెనుక కథ నడిపించిన ప్రజాప్రతినిధులు.. న్యూస్ కవరేజ్ కోసం వెళ్ళిన మీడియా మిత్రులతో ఐఎంఏ, యాజమాన్యం దురుసుగా ప్రవర్తించడం.. పట్టణంలో దాదాపు 400 పైన ప్రవేట్ హాస్పిటల్ లు.. తెలంగాణలోనే, కరీంనగర్ కార్పొరేట్ హాస్పిటల్ దందా ఎక్కడ లేని హాస్పిటల్ లు కరీంనగర్ జిల్లాలో ఉండటం విశేషం.. డీఎంహెచ్వో అధికారులు పర్మిషన్ ఇవ్వడం హాస్పిటల్లో పెట్టుకోవటం బ్యాంకు లోన్లు తీసుకోవటం,, మధ్యతరగతి పేదవాడు జ్వరంవచ్చిందంటే చాలు 50 వేల నుండి లక్షల రూపాయలు వసూలు, అడ్డగోలుగా టెస్టులు, మందులు ,కరీంనగర్ ప్రజలు గుప్పెట్లో ప్రాణాలు పెట్టుకొని హాస్పిటల్ కి పోవాలంటే భయపడుతున్న జనం..కానీ ప్రాణాలు తీసి వెలకట్టే కరీంనగర్ మంకమ్మతోటలోని యశోద కృష్ణ హాస్పిటల్లో జరిగిన ఘటన చూస్తుంటే ప్రాణాలు వెలకట్ట తీయడం కూడా ఒక వ్యాపారంగా మారిపోయిందా అన్న సందేహాలు కలుగుతు న్నాయి. మేదరవాడకు చెందిన బెదరకోట చంద్రకళ (40) అనే మహిళ గర్భసంచి ఆపరేషన్ కోసం వచ్చి శవంగా మారడంతో నగరంలో తీవ్ర కలకలం రేపింది.పోలీసులు రంగప్రవేశం చేసి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. అయితే ప్రాణం పోయిన బాధలో ఉన్న కుటుంబానికి అండగా నిలవాల్సిన వైద్య వర్గాలు.. అహంకారపూరిత వ్యాఖ్యలతో గాయంపై కారం చల్లడం విస్మయానికి గురిచే స్తోంది. మహిళ మృతి చెందిన రెండు రోజులుగా ఆసుపత్రి యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా రాజీ యత్నాలు కొన సాగించి, చివరికి లక్షల రూపాయలతో ప్రాణానికి నెల కట్టింది. ఐఎంఏ సభ్యుడు'సినిమా అయిపోయింది'.. మీరు వెళ్లొచ్చు ఇంటికి అని వేంగంగా మాట్లాడిన సభ్యుడు మీడియాతో అసభ్యకరంగా మాట్లాడిన ఐఎంఏ సభ్యులు కుటుంబానికి రూ. 7 లక్షల ఆర్థిక సాయం అందించేలా ఒప్పందం కుదుర్చుకున్నట్లు సమాచారం. మృతురాలి కుటుంబం నిరుపేదది కావడంతో, పిల్లల భవిష్యత్తు దృష్ట్యా చేసేదేమీ లేక ఆ మొత్తానికి ఒప్పందం చేసుకొని వెళ్ళిపోయినారు. మీడియాను దరిచేరనీయకపోవడం పలు అను మానాలకు తావిస్తోంది. ఆపరేషన్ థియేటర్ లో ఏం. జరిగింది? అనస్థీషియాలో లోపమా, లేక వైద్యుడి నిర్లక్ష్యమా? అనే నిజాన్ని పాతిపెట్టి, కేవలం డబ్బుతో నోళ్లు ముయించినారు.

## సాంకతిక దినోత్సవం సందర్భంగా సిఎం శుభాకాంక్షలు

**హైదరాబాద్,మే11నీలగిరి వార్త**



జాతీయ సాంకేతి దినోత్సవం సంద ర్భంగా శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. టెక్నాలజీ రంగంలో నూతన ఆవిష్కర ణలకు ప్రజా ప్రభుత్వం పూర్తిగా మద్దతు ఇస్తుందని సీఎం తెలిపారు. 'ప్రగతికి దారి చూపుతూ, భవిష్యత్తు తరాలకు ప్రేరణనిస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, పరిశోధకులు, ఆవిష్కర్తల ందరికీ 'జాతీయ సాంకేతిక దినో త్సవం' సందర్భంగా శుభాకాంక్షలు.

## రాష్ట్రంలో పెట్టుబడుల ఆకర్షణకు కృషి

- పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు ఆస్తకి
- పరిశ్రమల శాఖ అధికారులతో సిఎస్ సమీక్ష

**హైదరాబాద్,మే 11నీలగిరి వార్త**

తెలంగాణ రైజింగ్ -2047 విజన్ లో భాగంగా రాష్ట్రంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడానికి పరిశ్రమలశాఖ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పరిశ్రమలశాఖ అధికారులతో, ప్రాజెక్ట్ కన్సల్టెంట్లతో సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఎవివిధ రాష్ట్రాల పా సిద్ధం చేసుకొని పారిశ్రామికవేత్తలతో సమన్వయం చేసుకోవాలని ఆయన సూచించారు. ఎం.ఒ.యు.లతోపాటు పెట్టుబడి దారులకు అవసరమైన ఇతర మౌలిక వసతులను సమకూర్చాలన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలతోపాటు ఆయా రంగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను కూడా పెట్టుబడుదారులకు తెలియపరిచి రాష్ట్రాభివృద్ధికి తోడ్పాలని సిఎస్ తెలిపారు.

## అభివృద్ధికి కేంద్ర సహకారం

# తప్పనిసరి..!

- రాష్ట్రాన్ని అభివృద్ధిలోకి తీసుకు వెళతామని మోడీ అన్నారు
- రాష్ట్ర ప్రాజెక్టుకు అనుమతులను మాత్రమే కోరారం
- రాష్ట్రప్రయోజనాల కోసమే నా పోరాటం
- బిజెపిని ఓడించి సిఎం అయిన వ్యక్తిని నేతు
- బిజెపి అంటే..బ్రిటిష్ జనతా పార్టీ
- విభజించు పాలించడం బిజెపి రాజకీయం
- సర్ పేరుతో రాష్ట్రాల్లో చొరబడే యత్నం
- జెమిని సర్కస్‌లా బిజెపి ఎన్నికల విధానం
- మోడీ పాలానాను భవ రాహిత్యంతో దేశానికి నష్టం
- మీడియాతో సిఎం రేవంత్ రెడ్డి




**హైదరాబాద్,మే11నీలగిరి వార్త**

"రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం తప్పనిసరి అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కేంద్ర సహకారం అవసరమని తెలిపారు. అభివృద్ధి విష యంలో కలిసి పనిచేద్దామని ప్రధాని చెప్పారని.. తమ మధ్య జరిగిన చర్చ పూర్తిగా అభివృద్ధికి సంబంధిం చినదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు .తెలం గాణ హక్కుల కోసం తాము కేంద్రంతో పోరాడుతామని కూడా వ్యాఖ్యా నించారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈ చిట్‌చాట్‌లో కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ విధానాలు, రాష్ట్ర అభివృద్ధి, మావోయిస్టుల సరెండర్‌లు, వమోదీ ఆదివారం హెచ్ ఐసీసీలో పలు అభివృద్ధి పనులను ప్రారం భించారు. హెచ్‌ఐసీసీలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ప్రధాని మోదీతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్య క్రమంలో తాను ప్రస్తావి ంచిన అభివృద్ధి అంశా లను మోదీ అంగీ కరిం చారని తెలిపారు.

## మోర్తాడ్‌లో రైతుల

# రహదారి ధర్నా...

- ధాన్యం కొనుగోళ్లు,తరుగుదోపిడీపై నిరసనలు
- అధికారులు స్పందించడం లేదన్న మాజీమంత్రి వేముల


**నిజామాబాద్,మే11నీలగిరి వార్త**

ధాన్యం కొనుగోళ్లు సక్రమంగా చేపట్టాలని, తరుగు దోపిడీని అరికట్టాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో సోమవారం రైతులతో కలిసి జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..



# ఆర్థిక సంక్షోభంలో దేశం..!

## డేంజర్ బెల్స్ మోగించిన ప్రధాని.. ప్రజలకు దేశభక్తి పరీక్ష



ప్రజలు తమ దేశభక్తిని నిరూపించుకొనే తరుణం ఆసన్నమైందని ప్రధాని పిలుపునిచ్చారు. 12 ఏండ్ల పాటు అధికార పీఠంపై ఉన్న మోదీ.. యుద్ధాలను, అంతర్జాతీయ పరిస్థితులను ప్రస్తావిస్తూ.. దేశ ఆర్థిక పరిస్థితి అదుపుతప్పి పోతున్నదని చెప్పకనే చెప్పారు. ఇక ప్రభుత్వం చేయగలిగినది పెద్దగా లేదనే అర్థం వచ్చేలా బాధ్యతను దేశ ప్రజలపైకి నెట్టివేశారు. దుబారా తగ్గించుకోవాలని ప్రజలకు కర్తవ్య బోధ చేశారు. ఫారెక్స్ నిల్వల పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నద ని చెప్తూ, విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే వస్తువుల వాడకాన్ని ఆపేయాలని, విదేశీ మారక ద్రవ్యాన్ని వినియోగించే కొనుగోళ్లు, లావాదేవీలు, వ్యవహారాలను నిలిపివేయాలని ప్రధాని కోరారు. దీనికి స్వదేశీ, దేశభక్తి, కర్తవ్యపాలన అనే ముసుగులు తొడిగే ప్రయత్నం చేశారు.కరోనా నాటి సంక్షోభాన్ని గుర్తు చేసిన ప్రధాని మళ్లీ అప్పటి పద్ధతులను పాటించాల్సిన పరిస్థితులు వచ్చాయని ప్రకటించారు.

## బండి కుమారుడి కేసుపై

# సిఎం సీరియస్

- తోణ విచారణకు డిజిపిని ఆదేశించిన రేవంత్
- సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు

**హైదరాబాద్,మే11నీలగిరి వార్త**

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. భగీరథ్‌పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసుపైన తక్షణమే విచారణ మొదలు పెట్టాలని డీజీపీ సీవీ ఆనంద్‌ను సీఎం ఆదేశించారు.

# "బార్యాభర్తల మధ్య వివాదాల పరిష్కారానికి ఫ్యామిలీ కౌన్సెలింగ్"





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అశోక్ నగర్‌లో కార్మికులకు మనోవికాస సదస్సు నిర్వహించిన సైకాలజిస్ట్ కె. పున్నంచందర్మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఈరోజు అశోక్ నగర్‌లో కార్మికుల కోసం మనోవికాస సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ పాల్గొని కుటుంబ సంబంధాలు, దాంపత్య జీవితంలో ఏర్పడుతున్న సమస్యలు మరియు వాటి పరిష్కారాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ మాట్లాడుతూ, ప్రస్తుతం భార్యాభర్తల మధ్య చిన్న చిన్న విషయాలకే గొడవలు పెరిగిపోతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఈగో సమస్యలు, పరస్పర అపార్థాలు, ఒకరిని ఒకరు అర్థం చేసుకోకపోవడం, మితి మీరిన స్వేచ్ఛను కోరుకోవడం వంటి కారణాలు కుటుంబ విభేదాలకు దారితీస్తున్నాయని అన్నారు. ఇలాంటి సమస్యలు ఎక్కువకాలం కొనసాగితే కుటుంబ వ్యవస్థపై ప్రతికూల ప్రభావం పడటమే కాకుండా, పిల్లల మానసిక మరియు భావోద్వేగ ఎదుగుదలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. కుటుంబంలో శాంతి, పరస్పర గౌరవం, సహనం, ప్రేమతో కూడిన సంభాషణ ఎంతో ముఖ్యమని చెప్పారు. భార్యాభర్తల మధ్య తలెత్తే వివాదాల పరిష్కారం కోసం మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్‌లో ప్రత్యేకంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. కౌన్సెలింగ్ ద్వారా పరస్పర అవగాహన పెంపొందించి కుటుంబ బంధాలను బలోపేతం చేయవచ్చని పేర్కొన్నారు. ఫ్యామిలీ కౌన్సెలింగ్ కోసం 8801888805 ను లేదా మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ లో నేరుగా సంప్రదించవలసిందిగా కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మైండ్ కేర్ అండ్ కౌన్సెలింగ్ సెంటర్ సిబ్బంది బూర శ్రీమతి, కొండ ఉమ, రాపెల్లి లత, కార్మికులు పాల్గొన్నారు

# కుల గణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని వినతి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

**వేములవాడఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి విజ్ఞాపన పత్రం**

**పిఆర్టియు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాడారం హరికృష్ణ**

కుల గణన విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యూనరేషన్ చెల్లించాలని వేములవాడ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి విజ్ఞాపన పత్రం అందచేస్తున్న పిఆర్టియు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాడారం హరికృష్ణ. రాష్ట్ర వ్యాప్తంగా కుల గణన కార్యక్రమంలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు సర్వే జరిగి 18 నెలలు గడిచినప్పటికి రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయం అని, త్వరగా రెమ్యూనరేషన్ చెల్లించాలని కోరుతూ. వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి పిఆర్టియు తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాడారం హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి హరేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సత్యనారాయణ వినతి పత్రం అందచేశారు..ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని, పెండింగ్‌లో ఉన్న రెమ్యూనరేషన్ ను విడుదల చేసి, ఉపాధ్యాయుల కష్టాన్ని గౌరవించాలని గౌరవ ప్రభుత్వ విప్ గారిని కోరడము జరిగింది...ఈ కార్యక్రమం లో కృష్ణ, మాధవి, రాధిక, సవిత, సుచరిత, స్వాతి,సరిత, సరోజ, శిరోమణి, వెంకటరమణ పాల్గొన్నారు



# మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో బాగంగా అనంతపల్లి నుండి మర్రిగడ్డ తార్ రోడ్డు వరకు పనులు ప్రారంభం









**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గ్రామ సర్పంచ్ చిలుకబాబు ఆధ్వర్యంలో పనులు ప్రారంభం రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం అనంతపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో బాగంగా అనంతపల్లి మర్రిగడ్డ తారు రోడ్డు మధ్య రోడ్డు మరమ్మత్తులు సర్పంచ్ చిలుక బాబు పాలకవర్గం ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు ఎన్నో రోజులుగా రోడ్డు మరమ్మత్తులు లేక ఇబ్బంది పడ్డ అనంతపల్లి మర్రిగడ్డ ప్రజలకు ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఉప సర్పంచ్ సలేంద్ర సుజాత అనిల్, వార్డు మెంబర్లు స్వర్గం కిరణ్ కవ్వంపెల్లి కళ్యాణ్, కంబాల లక్ష్మీ మొగ్గయ్య, ఐతమ్ లహరి శ్రీనివాస్, ఐతం అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కనకరాజు శ్రీవర్ధన్, అయితం శంకరయ్య శ్రీనివాస్, తొట్లనరసయ్య, తొట్లమోహన్, సలేంద్ర మల్లయ్య, మోహినవ్వ మేకల భూమయ్య, పద్మ, ఐతం భారత, ఐతం దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం ఆరేపల్లి గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారికి నూతన వస్త్రాలు అందజేశారు.. ప్రభుత్వం పేద ప్రజలకు గృహ స్వప్నాన్ని నెరవేర్చే లక్ష్యంతో చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక కుటుంబాలు సొంతింటి సంతోషాన్ని పొందుతున్నాయని వారు పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో ఆరెపల్లి గ్రామ సర్పంచ్ ఇటిక్యాల రాజు, కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, ఉపసర్పంచ్ సిలువేణి ప్రశాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు ఇటిక్యాల లింగయ్య, మాజీ సర్పంచ్ సిలువేణి మల్లేశం తో పాటు స్థానికులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి సందర్భంగా భీమేశ్వర ఆలయంలో భక్తులకు ప్రత్యేక వేసవి సౌకర్యాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా భక్తుల రద్దీ అధికంగా ఉండనున్న నేపథ్యంలో దేవస్థానం ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటికే కొన్ని ఏర్పాట్లు పూర్తి చేయగా, మరికొన్ని పనులు కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో భారీ ఫ్యాన్లు, క్యూలైన్లలో జంబో కూలర్లు, అదనపు ఫ్యాన్లు ఏర్పాటు చేస్తున్నారు. అలాగే భక్తులకు నీడ కల్పించేందుకు చలువ పందిళ్లు, చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశారు.శ్రీ రాజరాజేశ్వర జల ప్రసాదం ఆధ్వర్యంలో సేవా వాలంటీర్ల సహకారంతో చల్లని తాగునీటి పంపిణీ నిర్వహిస్తున్నారు. కూల్ బబుల్స్ ద్వారా నిరంతరం భక్తులకు తాగునీరు అందుబాటులో ఉంచుతున్నారు. మహా మండపంలో ఎయిర్ కండిషనర్లు ఏసీ ఫ్యాన్లు ఏర్పాటు చేయగా, మూల విరాట్టు దర్శన మార్గాల్లో జంబో కూలర్లు ఏర్పాటు చేసి భక్తులకు చల్లని వాతావరణం కల్పిస్తున్నారు.అదేవిధంగా భక్తులకు ప్రసాదాల పంపిణీ, దర్శన ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాలు సక్రమంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టారు. హనుమాన్ జయంతి సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉండటంతో అన్ని విభాగాల అధికారులు, ఉద్యోగులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్య దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు, ఐఏఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్, ఐఏఎస్ ఆదేశాల మేరకు ఆలయ ఈవో రమాదేవి ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.







# మైనర్ బాలికకు అన్యాయం జరిగితే పట్టించుకునే నాధుడే లేడు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బండి సంజయ్ కొడుకుపై చర్యలు తీసుకోవాలి – మాజీ జడ్పిటిసి మ్యాకల రవి డిమాండ్ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే తెలంగాణ రాష్ట్రం లో పట్టించుకునే నాధుడే కరువయ్యాడని, అత్యాచార ఘటన జరిగి మూడు నెలలకు గడుస్తున్న మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం దొరకలేదని మాజీ జెడ్పీటీసీ మ్యాకల రవి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం అనుపురం గ్రామంలో సోమవారం బీ ఆర్ ఎస్ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన అత్యాచార ఘటనపై తీవ్రంగా స్పందించారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు సాయి భగీరథ్ ఒక మైనర్ బాలికపై అత్యాచారం చేసి మూడు నెలలు గడుస్తున్నా, ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన విమర్శించారు. బాధిత కుటుంబం న్యాయం కోసం పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే నాధుడే లేడని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర హోం శాఖ మంత్రిగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసలు లా అండ్ ఆర్డర్‌ను ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బండి సంజయ్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరూ కుమ్మక్కై ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఒక సామాన్య మహిళకు అన్యాయం జరిగితే స్పందించని మేధావులు ఎటు వెళ్లారని రవి ప్రశ్నించారు. బండి సంజయ్ వెంటనే తన కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని, పోక్సో చట్టం కింద నిందితుడిపై కఠిన చర్యలు తీసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ తరపున ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డవేణి పరశురాములు, ఊరడి రాజిరెడ్డి, కొండపల్లి వెంకటరమణ రావు, గొట్ల కుమార్, నరేష్ తో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జై బోలో హనుమాన్ కి ...జై..

**హిందూ ఏక్తా యాత్ర కోసం కదలిరండి.. విజయవంతం చేయండి..**

**బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర**

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



హనుమాన్ జయంతి ( మే 12 ) సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న హిందూ ఏక్తాయాత్ర కోసం హిందూ బంధువులందరూ కదిలి రావాలని, యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర కోరారు. సోమవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కరీంనగర్లో ప్రతి ఏటా హనుమాన్ జయంతి సందర్భంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర నిర్వహించడం ఒక ఆనవాయితీగా వస్తుందన్నారు. హిందువుల సంఘటత శక్తిని చాటేందుకు , లక్షలాదిమందితో జరిగే ఈ యాత్రకు తెలంగాణ వ్యాప్తంగా ఎంతో గుర్తింపు వచ్చిందని తెలిపారు. కరీంనగర్లో జరిగే భారీ ఆధ్యాత్మిక కార్యక్రమంగా హిందూ ఎక్తాయాత్ర కు ఖ్యాతి గుర్తింపు లభించిందన్నారు. గత 12 ఏళ్లుగా ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం కరీంనగర్ నగరాన్ని కాషాయమంగా మార్చుతూ , ప్రతి ఏటా ఎంతో ఘనంగా , వైభవంగా కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని తెలిపారు. వైశ్య భవన్ నుండి ప్రారంభమై కరీంనగర్లోని ప్రధాన కూడళ్ల మీదుగా కొనసాగే ఈ యాత్ర అశేష హిందూ బంధువుల, వివిధ హిందూ సంఘాల భాగస్వామ్యంతో విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

# బండి కొడుకు కేసు నీరుగారిచేందుకు ప్రయత్నం

**ఉన్నోడికి ఒక న్యాయం !**
**పేదోడికి ఒక న్యాయమా**

**దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ నీలగిరి వార్త

కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పైన కేసు నమోదు అయ్యి మూడు రోజులైనా అరెస్టు చేయకుండా రాష్ట్ర హోం శాఖ మంత్రి, సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ వ్యవస్థను తన గుప్పిట్లో పెట్టుకుని కేసును నీరుగార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. సోమవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడుపై పొక్సో కేసు నమోదైన నిందితుడిని అరెస్టు చేయాల్సి ఉన్న వారిని కాపాడేందుకు సీఎం రేవంత్ రెడ్డి విశ్వప్రయత్నాలు చేస్తా ఉన్నట్లు కనపడతా ఉంది అని ఆయన ఆరోపించారు.గంగుల కమలాకర్ చేతిలో బండి సంజయ్ మూడుసార్లు ఓడిపోయినాడు. రామ మందిరం పేరుతోనే బండి సంజయ్ గెలిచాడు తప్ప సొంత బలం ఏమీ లేదు అని ఆయన అన్నారు. 2018కి ముందు తన రాజకీయ భవిష్యత్తు కోసం బిక్షాటన చేస్తూ చందాలు వసూలు చేసిన బండి సంజయ్ కి నేడు వందల కోట్ల రూపాయలు ఎక్కడి నుంచి వచ్చినయ్ అని ఆయన అడిగారు.నీ రాజకీయ చరిత్ర అందరికీ తెలుసు అని,బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసుకుంటూ, రేవంత్ రెడ్డి తో చీకటి ఒప్పందాలు చేసుకుంటూ బిజెపి పార్టీని, ధర్మాన్ని తాకట్టు పెట్టుకుంటూ మొసలి కన్నీరు కారుస్తూ ఉన్నారు అని అన్నారు. ఈ పత్రిక సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మునిసిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు






దేవరకొండ నీలగిరి వార్త

ప్రజలు నీటి విలువను తెలుసుకుని నీటిని పొదుపుగా వాడుకోవాలని, ప్రతి వర్షపు నీటి చుక్కను సంరక్షించుకోవాలని దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు అన్నారు. జల్ సంచయ్ జన బాగిదారి కార్యక్రమంలో భాగంగా నీటి సంరక్షణ చర్యలపై ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రచార రథాన్ని సోమవారం జండా ఊపి ప్రారంభించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జల సంరక్షణపై ప్రజలు దృష్టి సారించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రజలలో ఈ విషయమై అవగాహన కల్పించేందుకు గాను ఏర్పాటు చేసిన ప్రచార వాహనం అన్ని గ్రామాలను సందర్శిస్తుందని, తెలంగాణ సాంస్కృతి సారధి కళాకారుల ద్వారా నీటి సంరక్షణ, నీటి పొదుపు ,ఉన్న నీటి వనరులను ఎలా వినియోగించుకోవాలో వాటికి సంబంధించిన చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడం తో పాటు,నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా కమ్యూనిటీ సోక్ పిట్లు, వ్యక్తిగత సోక్ పిట్లు, నీటిని వృద్ధిపరిచేందుకు తోడ్పడే ఫామ్ పాండ్స్ ,నీటి సంరక్షణ కట్టడాలపై ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్తున్నట్టు చెప్పారు. ప్రజలందరూ నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి వనరులను సంరక్షించుకోవాలని, నీటి సంరక్షణకు చర్యలు చేపట్టాలని, నీటి సంరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములై సహకరించాలని కోరారు.అదేవిధంగా వర్షపు నీటిని సంరక్షించుకోవడం చాలా ముఖ్యమని, నీటిని పొదుపుగా వాడుకుంటే వచ్చే తరాల వారికి నీటి కొరత లేకుండా చూడవచ్చని, ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకోవాలని, భావితరాలను దృష్టిలో ఉంచుకొని నీటి సంరక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, మున్సిపల్ పరిధిలో ఇల్లు నిర్మించుకునే వారికి తప్పనిసరిగా ఇంకుడు గుంత నిర్మించుకునేలా చూస్తామని, నీటి సంరక్షణ చర్యలపై కార్పొరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, దేవరకొండ తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి డ్యానియెల్, డిఆర్డిఏ అధికారులు , వివిధ వార్డుల కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

**బాధిత కుటుంబం పై దౌర్జన్యం చేస్తే సహించేది లేదు**

**విలేకరుల సమావేశంలో సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

మైనర్ బాలికను బెదిరించడంతో పాటు పాటు లైంగిక వేధింపులకు పాల్పడిన కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ పై ఫోక్సో కేసు నమోదు అయినప్పటికీ అరెస్టు చేయకపోవడం ఏమిటని సూర్యాపేట మాజీ మున్సిపల్ చైర్మన్ పెరుమళ్ళ అన్నపూర్ణ ప్రశ్నించారు. సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా కౌన్సిలర్లతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మైనర్ బాలిక తల్లిదండ్రులు మూడు నెలల క్రితం ఫిర్యాదు చేసినప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పు పట్టారు. మైనర్ బాలికను తీవ్రంగా వేధించడంతో పాటు బాలిక విదేశాలకు వెళ్లకుండా అడ్డుకున్న భగీరథను నేటికీ అరెస్టు చేయకపోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఒకరికొకరు కుమ్మక్కై కేసుల నుంచి తప్పించుకునేందుకు స్పెషల్ బెయిల్ వచ్చేలా ఫోక్సో కేసులో సెక్షన్లు పెట్టడాన్ని తీవ్రంగా విమర్శించారు. బేటి పడావో బేటి బచావో అంటున్న ప్రధాని నరేంద్ర మోడీ భేటీ ఎక్కడ కాపాడబడుతుందో చెప్పాలన్నారు. బండి సంజయ్ కుమారుడి పై గతంలో చాలా కేసులు ఉన్నాయని వెంటనే బండి భగీరథను అరెస్టు చేసి కఠిన చర్యలు చేపట్టాలని బాధిత మైనర్ బాలిక కుటుంబ సభ్యులకు రక్షణ కల్పించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళ లోకం ఉద్యమిస్తుందని హెచ్చరించారు . ఈ సమావేశంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై. వెంకటేశ్వర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు బత్తుల ఝాన్సీ రమేష్, దంతాల సాయి ప్రియ, పోతురాజు ఇందుశ్రీ, భూక్యా జ్యోతి లింగా నాయక్, ధరావత్ విజయచంద్రు నాయక్, మహిళా నాయకురాలు పానుగంటి భవాని, పగిళ్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండ మున్సిపల్ పరిశుద్ధ్య కార్మికులకు టోపీలు మాస్కులు అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు వేసవికాలం ఆరోగ్యలదృష్ట ఎండ బారిన పడకుండా ఉపశమనం కోసం పారిశుద్ధ్య కార్మికులకు టోపీలు మాస్కులను మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు సోమవారం అందించారు. ఇట్టి కార్యక్రమం లో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ మరియు జవాన్లువి రాజేష్ బి శరత్ పి రాములు , వివిధ వార్డుల కౌన్సిలర్లు మరియు కో ఆప్షన్ సభ్యులు, మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## పట్టాలిచ్చిన సీలింగ్ భూములను పట్టాదారులకు అప్పజెప్పాలి సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

చింతలపూడి, మే 11, నీలగిరి వార్త

చింతలపూడి మండలం తీగలవంచ రెవిన్యూ గ్రామంలో 1986వ సంవత్సరంలో కొమ్ముగూడెం గ్రామానికి చెందిన కొంతమంది పేదలు ఎస్టీలకు ఎల్సీసీ పట్టాలు ఇచ్చారని అప్పట్నుంచి ఇప్పటివరకు పేదలకు వీరికి ఎక్కడ భూమి ఇచ్చారు అది వీరికి చూపించలేదని ఆ సర్వే నెంబర్లలో వేరే వ్యక్తులు ఆన్లైన్ మార్చుకొని సాగు చేసుకుంటున్నారని దీనిపై ఎంక్వయిరీ చేసి వాస్తవంగా 86 లో ఎవరికైతే పట్టాలిచ్చా రో వారికి భూమి చూపించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో చింతలపూడి ఆఫీసు నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది అనంతరం తహసిల్దార్ గులు సమగ్ర దర్యాప్తు జరపాలని పేదలకు ఇచ్చిన ఎల్సిసి పట్టాలను రద్దు పరచకుండా ఎలాగా భూస్వాములకు ఆన్లైన్ చేశారని ఆయన నిలదీశారు తక్షణం ఎంక్వయిరీ నిర్వహించి పేదలకు భూమిని కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సిపిఐ మండల కార్యదర్శి తొర్లపాటి బాబు మాట్లాడుతూ చింతలపూడి మండలంలో వేలాది ఎకరాలు అసైన్మెంట్ భూములు పేదల నుంచి భూస్వాములకు మారాయని తీగలువంచ గ్రామం కాకుండా మండలంలో ఉన్న అసైన్మెంట్ భూమి ఎవరికైతే ఇచ్చారు వారి కె చెందే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు ఈ ధర్నాలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కంచర్ల గురవయ్య సిపిఐ మండల సహాయ కార్యదర్శి దొంత కృష్ణ ముల్లగిరి నాగేశ్వ రావు మోర్త అమ్ములు ముళ్ళ పూడి కృష్ణ కోట సత్యం నల్ల గుల్ల కాంతమ్మ కాపిన లక్ష్మి వనం రోసమ్మ పాగి లక్ష్మి కాపిన చుక్కమ్మ ఆపిన శంకరమ్మ కాపిన దీపిక వనం పిచ్చియా వనం వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# విరామకాలం సద్వినియోగానికే సమ్మర్ క్యాంప్

**హుజూర్ నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్.**

నీలగిరి వార్త,హుజూర్ నగర్

విద్యార్థులకు విద్యా సంవత్సరం ముగిసిన అనంతరం లభించే విరామ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేసిందని చైర్మన్ దొంత గాని శ్రీనివాస్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంప్ ను ఎంఈఓ భూక్య సైదా నాయక్ తో కలిసి మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సహ పాఠ్య అంశాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఈ సమ్మర్ క్యాంపు నందు విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న క్రీడాంశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తర్ఫీదునిస్తారని, క్యాంపుకు హాజరయ్యే వారికి స్నాక్స్ కూడా ఇస్తారని పేర్కొన్నారు.శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కూడా అందజేస్తారని తెలిపారు.విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొని తమకు ఆసక్తి ఉన్న రంగంలో నైపుణ్యాన్ని పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కోతి సంపత్ రెడ్డి,ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్,ఆర్ట్ క్రాఫ్ట్ టీచర్లు మున్నీ బేగం,పాశం శేఖర్,కామల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

**ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది**

నీలగిరి వార్త, సూర్యాపేట:

యువత స్వయంకృషితో ఎదగాలని వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న హాస్పిటల్ చౌరస్తా లో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, 44వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరెణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్,, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఇఖ్రార్ అహ్మద్, మన్సూర్ (ఆర్ట్స్), దామోదర్ రెడ్డి,నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగు నాయక్, బొల్లెద్దు వినయ్, అరుణ్, కిరణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరికలు

నీలగిరి వార్త, సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చివ్వెంల మండలం మొగ్గయ్య గూడెం ఇండిపెండెంట్ సర్పంచ్ ధరావత్ కృష్ణ, ఇండిపెండెంట్ ఉపసర్పంచ్ బానోత్ రాజు లు కాంగ్రెస్ పార్టీలో చేరారని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రం వైట్ హౌస్ లో జిల్లా కాంగ్రెస్ నాయకులు గాయం ఉదయశ్రీ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలను రాజకీయంగా గుర్తించి వారికి అవకాశాలు కల్పించిన పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని అన్నారు. నేడు అనేక మంది మంచి ఉద్యోగాల్లో స్థిరపడటాని కి కాంగ్రెస్ పార్టీ కృషే కారణమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, సన్నబియ్యం పంపిణీ వంటి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ ఘనతేనని అన్నారు. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పాలనలోనే సాధ్యమైందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారికి ప్రత్యేక గుర్తింపు, ప్రోత్సాహం ఉంటుందని తెలిపారు. త్వరలోనే మండల పార్టీ కమిటీ ల నియామకం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో విరన్న నాయక్, మహేష్, మహేందర్ రాజు, సాయి, అఖిల్, మన్సూర్, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.



# వినియోగదారుల మన్ననలు పొందాలి

## ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి

## మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

యువత స్వయంకృషితో ఎదగాలని వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో వినూత్న హాస్పిటల్ చౌరస్తా లో శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ నాణ్యమైన సేవలను వినియోగదారులకు అందించి వ్యాపారంలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యండి అంజద్ అలి, 44వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ గుణగంటి హేమ సతీష్, జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ రహీం, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ధారవత్ వీరన్న నాయక్,, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్ రెడ్డి, కొణతం రాజేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదల్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, కేసారం సర్పంచ్ రేఖ రమణ సతీష్, గుంజలూరు సర్పంచ్ బొల్లికొండ సైదులు, జిల్లా కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీనివాస్, ఇజ్రార్ అహ్మద్, మన్సూర్ (ఆర్ట్స్), దామోదర్ రెడ్డి,నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగు నాయక్, బొల్లెద్దు వినయ్, అరుణ్, కిరణ్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.





# సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా గుండు రామాంజి గౌడ్ నియామకం

**గరిడేపల్లి నీలగిరి వార్త**

సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం నూతన అధ్యక్షుడిగా గరిడపల్లి మండలం, రాయినిగూడెం సర్పంచ్ గుండు రామాంజి గౌడ్ సోమవారం నియమితులయ్యారు. రాష్ట్ర భారీ నీటిపారుదల మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కాయితి ఆశాదీప్ రెడ్డి నియామక పత్రం అందజేశారు

అంకితభావం?మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ గల కార్యకర్తగా రామాంజి గౌడ్ గుర్తింపు పొందారు. గరిడపల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్గా..?జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్గా..వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా, నమ్మకస్తుడిగా పేరున్న రామాంజి గౌడ్కు జిల్లా స్థాయి బాధ్యతలు అప్పగించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నాయి.తన నియామకంపై రామాంజి గౌడ్ స్పందిస్తూ.. తనపై నమ్మకముంచి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ?కోదాడ ఎమ్మెల్యే నలమాద పద్మావతి రెడ్డికి,?తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు కి ,నాయకులు సర్వోత్తమ్ రెడ్డి, పటేల్ రమేష్ రెడ్డి, వేనారెడ్డి కి,?జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులకు, హుజూర్ నగర్ నియోజకవర్గ మరియు గరిడే పల్లి మండల నాయకులకు, సర్పంచులకు కృతజ్ఞతలు తెలియజేశారు.?జిల్లాలోని సర్పంచులందరినీ సమన్వయం చేసుకుంటూ, గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం శ్రమిస్తానని పేర్కొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి, సర్పంచుల ఆత్మగౌరవాన్ని కాపాడడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు అభినందనలు



తెలిపారు.

# ఎన్యూమరేటర్లకు ప్రజల సహకరించాలి : తాహసిల్దార్ సూరయ్య.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి :**

జనగణన సర్వేను ప్రారంభించిన : సర్పంచ్ దున్నా శ్రీనివాస్కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కలో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా ఈ నెల 11 నుండి జూన్ 9వ వరకు మొదటి విడతలో చేపడుతున్న ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలని తహసిల్దార్ సోమపంగ సూరయ్య కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 51 మంది ఏ ఎన్యూమారేటర్లు,9 మంది సూపర్వైజర్లు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎన్యూమా రేటర్లు చేపట్టిన జనగణన సర్వేను గ్రామ సర్పంచి దున్నా శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ఆరుగురు ఎన్యూమారే టర్లు, ఒక సూపర్వైజర్ విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సెల్ఫ్ ఎన్యూమారేషన్ చేసినవారు వచ్చిన ఎన్యూమారేటర్ కు తమ ఐడి నెంబర్ తెలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి య లక ఉమారాణి,ఉపసర్పంచ్ ఎలుగూరి నాగరాజు,వార్డ్ వార్డు సభ్యులు దున్న లింగయ్య, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజీయా రియాజ్, జిపిఓ కోటయ్య, సూపర్వైజర్ ఉపేందర్ , ఎన్యూమరేటర్లు తదితరులు పాల్గొన్నారు






# నూతన తహసీల్దార్కు పద్మశాలి సంఘం సన్మానం..

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 11**

మునగాల:కోదాడ మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ సంతోష్ కిరణ్ కు పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. సంఘం అధ్యక్షులు గొర్రె రాజేష్ నేతృత్వంలో తహసీల్దార్ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించారు.

?ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ,ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తానన్నారు.ముఖ్యంగా చేనేత వర్గాల వారికి పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. కార్యాలయ పనుల నిమిత్తం ఎవరు వచ్చినా పారదర్శకంగా సేవలు అందిస్తానని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో పద్మశాలి సంఘం నేతలు నక్కా చంద్రం, పిండిప్రోలు శ్రీనివాస్, పంతంగి నరేష్, నక్క గోపి, కొండ శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా శతఘటాభిషేకం

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తహసిల్దార్ రోడ్డులో గల అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా నాలుగవ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హటరీమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో ఈనెల 12 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా ఉదయం 8 గంటలకు 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పి లక్ష్మణరావు, అర్చకులు ధరూరి పవన్ కుమార్ ఆచార్యులు, ధరూరీ శ్రీనాథచార్యులు, శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసచార్యులు, భక్తులు పబ్బా ప్రకాశరావు,పబ్బా రామమూర్తి, జయప్రద, కొత్త రజిని,సాయి కృష్ణ,పురం నాగరాజు, నాతాల కృష్ణారెడ్డి, దంతాల కొండల నాయుడు, కక్కిరేణీ పద్మ,కోటగిరి రమేష్,పల్లవి, పద్మజ,తోట లక్ష్మి,నాగలక్ష్మి, మద్దేకుంట్ల లావణ్య, సతీష్, అన్నపూర్ణ, అరుణ, కనక లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




# మునగాలలో మహిళల బ్యూటీ సెలూన్,ను, ప్రారంభించిన ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 11**

మునగాల:మండలకేంద్రంలో గ్రామీణ మహిళలకు శుభకార్యాలు,వివాహాలు, ప్రత్యేక వేడుకల సందర్భంగా నాణ్యమైన బ్యూటీ సేవలు అందించేందుకు నూతన మహిళా బ్యూటీ షాలూన్ను సోమవారం ప్రారంభించారు.మునగాల పోలీస్ స్టేషన్ ఎస్సై బి. ప్రవీణ్ కుమార్, ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి షాలూన్ను ప్రారంభించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.మహిళలు స్వయం ఉపాధి రంగంలో ముందుకు రావడం అభినందనీయమని, గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రావడం సంతోషకరమని తెలిపారు.శుభకార్యాలు, పెళ్లిళ్లు, వేడుకలకు అవసరమైన మేకప్, హెయిర్ స్టైలింగ్ తదితర సేవలను ఈ సెలూన్లో అందించనున్నట్లు నిర్వాహకులు సంధ్య తెలిపారు. గ్రామీణ మహిళలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో స్థానిక మహిళలు, యువతులు, ప్రముఖులు మరియు ప్రజలు పాల్గొన్నారు.





# పాతికేళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

## ఆనాటి గురువులకు ఘనంగా సన్మానం...

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 11**

మునగాల:మండలపరిధిలో నర్సింహులగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల అత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా అప్పటి గురువులు భారతి, బుచ్చిరెడ్డి, వెంకన్న,ఖలీల్,రెడ్యానాయక్,రమేష్,దీలీప్,నర్సయ్య, ఆంజనేయులు, లను పూర్వ విద్యార్థులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి పాదాభివందనాలు చేశారు.అనంతరం నాటి జ్ఞాపకాలను విద్యార్థులతో ఉపాధ్యాయులు పంచుకున్నారు. తదనంతరం విద్యార్థిని, విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనలను గుర్తు చేసుకుని, యోగా క్షేమాలను అడిగి తెలుసుకుని సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు. సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు సతీష్,ఉప్పలయ్య, వెంకటరెడ్డి, మహేష్,గోపి, నాగరాజు,స్థితి,స్వాతి రజీయాబెగం,నాగమణి, సుహాసిని,రజీత,తదితరులు ఉన్నారు.



# సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందానికి అరుదైన గౌరవం

**నీలగిరి వార్త గరిడేపల్లి..**




గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం అరుదైన గౌరవం పొందింది. నిన్న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో బీజేపీ బహిరంగ సభలో ముఖ్య అతిధిగా దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నా కార్యక్రమంలో నరేంద్ర మోదీ ర్యాలీతో వస్తున్న క్రమంలో సతీష్ మ్యూజిక్ బృందం కళకారులు కళ్ళు చేదిరే విన్యాసాలు చేస్తున్న క్రమంలో మోదీ తమ ఫెస్ బుక్ అకౌంట్ లో డప్పు దరువుతో విన్యాసం చేసే ఫొటోను చేర్చుకోవడం సంతోషంకరంగా ఉందని సతీష్ బృందం సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఇంతటి గొప్ప కార్యక్రమంలో మా ప్రతిభను సమస్త ప్రజానీకానికి తెలియజేసేలా చక్కని అవకాశం కల్పించిన గడ్డం హిమగిరి కీ బృందం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సతీష్ మ్యూజిక్ అకాడమీ బృందం డప్పు కళాకారులూ అభినందనలు తెలియజేశారు. హుజుర్నగర్ నియోజకవర్గం నుండి దాదాపు 150 మంది కళాకారులూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హసన్పర్తి నూతన ఎస్హెచ్ఓగా.

## ఏ.మహేందర్ బాధ్యతల స్వీకరణ.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరిగిన తాజా బదిలీల నేపథ్యంలో హసన్పర్తి పోలీస్ స్టేషన్ నూతన ఎస్హెచ్ఓ (ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) గా ఏ.మహేందర్ నేడు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకాలం వరంగల్ పీసీఆర్లో విధులు నిర్వర్తించిన ఆయనను ఇక్కడికి బదిలీ చేస్తూ పోలీస్ కమీషనరేట్ ఉత్తర్వులు జారీ చేయడంతో.. ఇప్పటివరకు ఆ స్థానంలో కొనసాగిన వి.చేరాలు బదిలీపై వెళ్లగా, ఆ ఖాళీలో మహేందర్ విధుల్లో చేరారు.



## ప్రభుత్వ భూములు కాపాడాలని. ఆర్డీవోకు. వినతి పత్రం సమర్పించిన. గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ.

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మే 11**

మునగాల:మండలపరిధిలోని నరసింహాపురం గ్రామ పంచాయతి సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ. కోదాడ ఆర్డీవో కార్యాలయంలో. నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలోభాగంగా.ఆర్డీవో సూర్యనారాయణకు వినతి పత్రం సమర్పించినట్లు. సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ తెలిపారు తదుపరి ఆయన మాట్లాడుతూ గ్రామంలో గతంలో ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూమిలో గతంలో లబ్ధిదారులకు కేటాయించిన ప్లాట్లలో మిగిలిన ఖాళీ స్థలాన్ని.మరియు మిగిలిన ప్లాట్లను కొందరు ఆక్రమించుకొని అన్యాక్రాంతానికి పాల్పడుతున్నారని.కావున అట్టి భూమిని. సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేసి. కాపాడాలని.రాబోయే రోజుల్లో అర్హులైన వారికి. కనీసం ఇళ్ల స్థలాలు లేని వారికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉపయోగించవచ్చని అలాగే గ్రామంలో ముస్లిం మతస్తులకు సంబంధించిన కబరస్తాన్ స్థలాన్ని కూడా సర్వే చేయించి హద్దురాళ్లను ఏర్పాటు చేసి ఆక్రమణకు గురికాకుండా కాపాడాలని. ఇదే విషయమై పలుమార్లు గతంలో సంబంధిత ఎమ్మార్వో కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని.రెవెన్యూ అధికారుల.అలసత్వం అసమర్థత వల్లే.ఇలాయదేచ్ఛగాఆక్రమణలకు. పాల్పడుతున్నారని. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అలసత్వంవీడి,త్వరితగతిన సమస్యను పరిష్కరించకపోతే తహసిల్దార్ కార్యాలయం ముందు దీక్ష చేస్తానని.అక్కడే ఉన్న తహసిల్దార్ ముందే.ఆర్డీవో సూర్యనారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు సత్యనారాయణ తెలిపారు.స్పందించిన ఆర్డిఓ త్వరితగతిన పరిష్కరిస్తానని హామీఇచ్చారని తెలిపారు.



# రాష్ట్ర ప్రభుత్వం జి .ఓ 17 ను వెంటనే రద్దు చెయ్యాలి






### ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచన్ పల్లి ఆనంద్ ధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ జిల్లా కేంద్రం లో కలెక్టర్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది మరియు కలెక్టర్ వినతి పత్రం కూడా ఇవ్వడడం జరిగింది. లి ఎస్సీ ఎస్టీ బీసీ, మైనార్టీ లకు రాజ్యంగా బద్ధంగా రావాల్సిన హక్కులను వెంటనే ఇవ్వాలనీ. లిరేవంత్ రెడ్డి చేవెళ్ళలో ప్రకటించిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ ను వెంటనే ప్రకటించాలనీ. కామారెడ్డ లో బీసీ లకు ప్రకటించిన డిక్లరేషన్లను వెంటనే నెరవేర్చాలి.లిఅన్ని టెండర్ వ్యవస్థ లో గత ప్రభుత్వం పరిపాలన లో కల్పించిన రిజర్వేషన్స్ ఎస్సీ ఎస్టీ ,బీసీ , మైనార్టీ లకు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి డిక్లరేషన్ ప్రకటించి కూడా రిజర్వేషన్స్ ఇవ్వకూడా ఎస్సీ, ఎస్టి ,బీసీ , మైనార్టీ లకు మోసం చేస్తున్నాడు అని అన్నారు.ఈ కార్యక్రమనకి మద్దతు గా బీఎంపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే పాత్లావత్ ఘట్టె నాయక్ పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు నేనావత్ హరి నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, , మాజీ సర్పంచ్ జగన్, నిరటి నర్సింలు,బహుజన నాయకులు సింగం, గౌరబంజారా హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేందర్ నాయక్, లక్కం సత్యనారాయన ,విజయ్, నరేష్, ఎస్సి,ఎస్టి ,బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ మరియు ప్రజా సంఘాల నాయకులు, చింతకింది నరేష్ , బి.నరేష్, ప్రభుదాస్, ప్రసాద్,శ్రీను , యధిరం, శ్రీకాంత్ , వల్లి, శివ , మనోజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మెడికల్ విద్యార్థికి ఆర్థిక సాయం.

### వైద్య రంగంలో రాణించి ప్రజలకు సేవ చేయాలి:

### ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ : భాస్కర్

**గట్టుప్పల్, నీలగిరి వార్త ప్రతినిధి, మే 11 :**

మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ మండలం తేరటుపల్లి గ్రామానికి చెందిన బరిగల పరశురాం కుమారుడు ప్రభుదాస్ నిరుపేద కుటుంబానికి చెందిన ఇతను ఎంబిబిఎస్ చదువుతున్నాడు. పై చదువులకు అ ర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నారన్న విషయాన్ని స్థానికులతో తెలుసుకున్న ఈఎల్వి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ ఈ ఎల్ వి భాస్కర్ సోమవారం 20,వేల నగదును అందజేశారు.వైద్య రంగంలో ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకుంటామని తెలిపారు. మెడికల్ విద్యార్థులు వైద్య రంగంలో రాణించి పేద ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. వీరి వెంట దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, సాయిలు, ఫౌండేషన్ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# విజయవంతంగా పరేడ్ గ్రౌండ్స్ లో మోడీ బహిరంగ సభ..

**ఆర్.సిపురం నీలగిరి వార్త..**

మూడోసారి ప్రధానమంత్రిగా ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం విచ్చేయడం జరిగింది ఈ సందర్భంగా 9300 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసి మరికొన్నింటిని జాతికి అంకితం చేయడం జరిగింది తర్వాత సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో భారతీయ జనతా పార్టీ మోడీ బహిరంగ సభను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మనకి రాష్ట్ర నలుమూలల నుండి భారీ ఎత్తున భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు మరియు ప్రజలు తరలి రావడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ భారతీ నగర్ డివిజన్ నుండి బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి,రఘు రెడ్డి,కంజర్ల సునంద రాజేశ్వరి, మధు, మహిళా మోర్చా సభ్యులు గీత మల్లేశ్వరి అనిత లక్ష్మి , స్వచ్ఛందంగా పెద్ద ఎత్తున డివిజన్ నుండి మూడు బస్సులలో ప్రజలు పరేడ్ గ్రౌండ్లో జరిగిన భారీ బహిరంగ సభకు వెళ్లడం జరిగింది. సభకు హాజరైన వేలాదిమంది జనం తో సభా ప్రాంగణం కిక్కిరిసిపోయింది ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాన్ని ప్రజలంతా శ్రద్ధగా విన్నారు, మోదీ దేశ భవిష్యత్తు కోసం చెప్పిన పది సూత్రాలను మరియు వారి ప్రసంగాన్ని శ్రద్ధగా విన్నారు ఈ సభను విచ్చేసి భారీ విజయం చేసిన ప్రజలందరికీ బిజెపి కార్యకర్తలకు మరియు



నాయకులను మోదీ అభినందించారు.



## డ్రైనేజీ సమస్యపై జీ.ఎం.కు వినతి

**మల్కాజిగిరి, నీలగిరి వార్త:**

భగత్ సింగ్ నగర్ కాలనీలో డ్రైనేజీ పైప్‌లైన్ సమస్యను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వాసులు జలమండలి జీ.ఎం. సునీల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు తుపాకుల జనార్దన్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. కాలనీలో మురుగునీటి సమస్య తీవ్రంగా ఉందని, తక్షణమే కొత్త పైప్‌లైన్ పనులు చేపట్టాలని కోరగా, జీ.ఎం. సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు లింగమయ్య, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల కొరడా





### - సర్వే నెంబర్ 130లో వివాస్పద నిర్మాణం కూల్చివేత

**తాండూరు, మే 11 నీలగిరి వార్త :**

అక్రమ నిర్మాణాలపై మున్సిపల్ అధికారుల కొరడా విధించారు. మున్సిపల్ కార్యాలయం ముందు సర్వే నెంబర్ 130లో వివాస్పద నిర్మాణం తొలగింపు చేపట్టారు. తాండూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం ముందు ఉన్న సర్వేనెంబర్ 130లోని 36 గుంటల భూమిలో గత కొన్ని రోజులుగా వివాదం కొనసాగుతోంది. ప్రభుత్వ స్థలం అంటూ వార్డు కౌన్సిలర్ ఇర్షాద్ మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు యజమానులు ఇది సొంత స్థలం అంటూ పేర్కొన్నారు. రెవెన్యూ శాఖలో కూడా భూమిపై వివాదాలు ఉన్నాయి. అయితే 36 గుంటల భూమిలో యజమానులు ఇటీవలే కాంప్లెక్స్ నిర్మాణ పనులు చేపట్టారు. దీనికి మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవని ఆరోపణలు ఉన్నాయి. మున్సిపల్ కమీషనర్ మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారులు వివాదాస్పద స్థలం వద్దకు చేరుకుని జేసీబీ యంత్రంతో నిర్మాణాలను కూల్చివేయించారు.ప్రభుత్వ భూమిని కాపాడేందుకు మిగతా ఆక్రమణలపై కూడా వెంటనే పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్ ఇర్షాద్ డిమాండ్ చేశారు. మున్సిపల్ పరిధిలో ఇంకా ఉన్న అక్రమ నిర్మాణాలపై డిస్మెంటల్ చర్యలు ఎప్పుడు చేపడతారు అనే విషయంపై మున్సిపల్ అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా నిష్పక్షపాతంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



## జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం.

### ప్రజా సమస్యల పరిష్కారానికి వినతుల స్వీకరణ

### వివిధ విభాగాలకు చెందిన 67 ఫిర్యాదుల నమోదు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**



గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ (ప్రజావాణి) కార్యక్రమానికి నగర ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, వివిధ విభాగాల ఉన్నతాధికారులతో కలిసి ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు. ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.విభాగాల వారీగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు:టౌన్ ప్లానింగ్ -- 27ఇంజినీరింగ్ -- 16రెవెన్యూ -- 07హెల్త్ ఌ శానిటేషన్–8నీటి సరఫరా -- 09మొత్తం ఫిర్యాదులు -- 67ఈ కార్యక్రమంలో ఉప కమిషనర్ రాజయ్య, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, హార్టికల్చర్ అధికారి లక్ష్మారెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐ పంగిడి గ్రామానికి చెందిన నియోజవర్గ యువ నాయకుడు డిఎన్ఎల్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. రాజమండ్రి వృద్ధాశ్రమలో వృద్ధులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులు డిఎన్ఎల్ ప్రసాద్ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశీస్సులు అందజేశారు. కొవ్వూరు నియోజకవర్గం జనసేన , తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు ప్రసాద్కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు కొవ్వూరు నియోజకవర్గం జనసేన నాయకులు మాట్లాడుతూ నిరంతరం ప్రజల పక్షాన నిలిచి ప్రజా సమస్యలపై పోరాటం చేసి జనసేన పార్టీని బలోపేతం చేసి పార్టీ సభ్యత్వంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయించి జనసేన పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న డిఎన్ఎల్ ప్రసాద్ ఆయురారోగ్యాలతో ఉండాలని పార్టీలో ఉన్నంత పదవులు పొందాలని ఆకాంక్షించారు.






# నస్థలిపురంలో అట్టహాసంగా 'హలోవీన్ అరేబియన్ మండి' ప్రారంభం

## లేడీస్ మరియు ఫ్యామిలీస్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు

**వనస్థలిపురం,( మే 11)**

వనస్థలిపురంలో భోజన ప్రియుల కోసం మరో కొత్త అడ్రస్ అందుబాటులోకి వచ్చింది. వనస్థలిపురం పరిసర ప్రాంత వాసులకు అరేబియన్ రుచులను చేరువ చేస్తూ, హలోవీన్ అరేబియన్ మండి రెస్టారెంట్ ఘనంగా ప్రారంభమైంది.వనస్థలిపురం పోస్ట్ ఆఫీస్ సరిగ్గా ఎదురుగా, అత్యాధునిక హంగులతో ఈ రెస్టారెంట్ ఏర్పాటైంది. ముఖ్యంగా మహిళలు మరియు కుటుంబ సభ్యులు ప్రశాంతంగా, సౌకర్యవంతంగా భోజనం చేసేలా ఇక్కడ ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయడం విశేషం. అరేబియన్ సంప్రదాయ రుచులతో పాటు, కస్టమర్ల అభిరుచులకు అనుగుణంగా వైవిధ్యమైన మెనూని ఇక్కడ రూపొందించారు.ఈ సందర్భంగా ఫౌండర్ అఖిల్ రాపోలు మాట్లాడుతూ...?"మా రెస్టారెంట్ ప్రధాన ఉద్దేశ్యం క్వాలిటీ మరియు కస్టమర్ సాటిస్ఫాక్షన్. నాణ్యమైన పదార్థాలతో, అత్యంత రుచికరమైన మండిని సామాన్యులకు కూడా అందుబాటులో ఉండే ధరలకే అందిస్తున్నాం.ఫ్యామిలీస్ మరియు లేడీస్ కోసం మేము కల్పించిన ప్రైవసీ, కంఫర్ట్ ఖచ్చితంగా అందరినీ ఆకట్టుకుంటుంది. రుచిలో రాజీ పడకుండా సేవలందించడమే మా విజయ రహస్యం అన్నారు. హలోవీన్ అరేబియన్ మండి ప్రారంభంతో స్థానిక భోజన ప్రియులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.నాణ్యమైన ఫుడ్, అద్భుతమైన అంబియన్స్ కావాలనుకునే వారు వనస్థలిపురం పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఉన్న ఈ రెస్టారెంట్‌ను సందర్శించగలరని కోరారు .ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పేదల పాలిటీ పెన్నిదులు మన సీఎం చంద్రబాబునాయుడు . డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రూరల్ ఏమ్మెల్యే పంతం నానాజీ

**కాకినాడ రూరల్, మే 11,నీలగిరి వార్త**

ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్య మంత్రి పవన్ కల్యాణ్ గారి సహకారంతో ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రూరల్ నియోజకవర్గం లో నేటివరకు సుమారు 267 మందికి ఆర్థిక బరోసాని కల్పించి వారి కుటుం బాలను ఆదుకున్నారు.కాకినాడ గుడారిగుంట రూరల్ శాసనసభ్యులు క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా రెండు ఎల్ ఓ సి లతో కలిపి ఆరుగురి (6)కి మంజూరు అయిన 14,28,822 రూపాయల చెక్ లను లబ్ధిదారులకు రూరల్ మీఁూ పంతం నానాజీ చేతుల మీదుగా అందజేశారు.ఇప్పటివరకు నియోజకవర్గం నుండి 359అప్లికేషన్స్ పంపిం చగా ఈనాటికి సుమారు 267 మందికి 2 కోట్ల 48 లక్షల 95 వేల 189 రూపాయలు ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయిత అందించా మన్నారు. ఇంకా 92 అప్లి కేషన్స్ పరిశీలనలో ఉన్నాయి అని తెలిపారు. ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు శిరంగు శ్రీనివాస్,వల్లూరి రాజా , నల్లే ప్రసన్న , ముద్రగడ రమేష్ , నందిపాటి అనంత లక్ష్మి , కరెడ్ల గోవింద్ , తాటి కాయల వీరబాబు ,బండారు మురళి , మాదారపు తాతాజీ , దాసరి శివ ,పుల్ల వీరబాబు , గరికిన సురేష్ ,రుద్ర పద్మావతి , జీని శ్రీనివాస్ , మాదల రమణ , ప్రసాద్ , బుజ్జి , ర్యాలీ సతీష్ , రవి కిరణ్ లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను ఏర్పాటు చేయండి. ఏఐవైఎఫ్

**మంత్రాలయం, మే 11 నీలగిరి వార్త**

మంత్రాలయంలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా జాయింట్ కలెక్టర్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీ రాఘవేంద్ర స్వామి ఆధ్యాత్మిక కేంద్రమైన మంత్రాలయం నిత్యం దేశ నలుమూలల నుండి భక్తులతో రద్దీగా ఉంటుందని ఇలాంటి నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ప్రజలకు,అత్యవసర పరిస్థితులలో భక్తులకి ప్రభుత్వ హాస్పిటల్ లేకపోవడం బాధాకరమన్నారు 2009లో మంత్రాలయం నియోజకవర్గం ఏర్పాటు అయినప్పటి నుంచి స్థానికంగా ఉండే ప్రజలకి వైద్యం కావాలంటే ఆదోని, ఎమ్మిగనూరు, లేదా సుదూర ప్రాంతమైన కర్నూలు కి పోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అందువలన మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో స్థానిక ప్రజా ప్రతినిధులను స్థానిక అధికారుల పైన ఏఐవైఎఫ్ గా ఒత్తిడి చేస్తే ప్రభుత్వ స్థలం లేదని హాస్పిటల్ కట్టడానికి నిధులు సమీకరిస్తామని చెప్పడం జరిగిందని ఏఐవైఎఫ్ గా మంత్రాలయ పీఠాధిపతిని ఇదే విషయమై కలవగా పీఠాధిపతి ఒక ఎకరా స్థలం ప్రభుత్వ ఆసుపత్రికి స్థలం కేటాయించడం జరిగిందని అయితే ఇప్పటి వరకు స్థానిక ప్రజాప్రతినిధులు గాని, స్థానిక ప్రభుత్వాధికారులు గాని హాస్పిటల్ నిర్మాణానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు స్పందించి మంత్రాలయంలో 100 పడకలతో ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి స్థానిక ప్రజలకి, పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకి మెరుగైన ప్రభుత్వ వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని వారూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, మంత్రాలయం మండల కార్యదర్శి రాజు, నగర అధ్యక్షులు నాగరాజు, చంటి తదితరులు పాల్గొన్నారు.



# ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల వివరాలు 2 లేదా 3 రోజులలోగా తెలియజేయండి. మంత్రాలయం సిఐ దస్తగిరి బాబు

**మంత్రాలయం, మే 11 నీలగిరి వార్త**




మంత్రాలయం లో భవన నిర్మాణ కాంట్రాక్టర్లు, హోటల్ యజమానులు, లాడ్జ్ యజమానులు, నివాస గృహాల యజమానులు, వ్యాపార సంస్థల యజమానులు, ఇటుక బట్టీల యజమానులు, గోదాముల యజమానులు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులను పనిలో ఉంచుకున్న ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను పనిలో చేర్చుకునేటప్పుడు వారి పూర్తి వివరాలు సేకరించి సంబంధిత పోలీస్ స్టేషన్ లో నమోదు చేయించడం ప్రతి యజమాని, కాంట్రాక్టర్ మరియు బాధ్యులైన వ్యక్తుల చట్టబద్ధమైన బాధ్యతగా భావించవలెననీ ఈ క్రమంలో ఎవరి వద్ద అయితే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులు పనిచేస్తున్నారో, వారు తమ వద్ద పనిచేస్తున్న ప్రతి కార్మికుడిని రెండు లేదా మూడు రోజుల లోగా మంత్రాలయం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి హాజరు పరచవలెననీ

అదేవిధంగా, ఆ కార్మికుల పూర్తి పేరు, తండ్రి పేరు, స్వస్థల చిరునామా, ఆధార్ నంబర్, మొబైల్ నంబర్, గతంలో పనిచేసిన ప్రదేశం, ప్రస్తుతం పనిచేస్తున్న ప్రదేశం,యజమాని పేరు, కాంట్రాక్టర్ పేరు, ఫోటోలు మరియు ఇతర అవసరమైన వివరాలను పోలీసు శాఖ నిర్దేశించిన ప్రొఫార్మాలో పూర్తి చేసి సమర్పించవలెననీఇటీవల కాలంలో వివిధ ప్రాంతాలలో గుర్తు తెలియని వ్యక్తులు కార్మికుల పేరుతో వచ్చి అనుమానాస్పద కార్యకలాపాలకు పాల్పడిన సందర్భాలు గమనించబడినందున ప్రజల శాంతి భద్రతల పరిరక్షణ మరియు నేరాల నివారణ దృష్ట్యా ఈ నమోదు ప్రక్రియ తప్పనిసరి చేయబడినది. పోలీసు శాఖ తరచూ నిర్వహించే తనిఖీలలో భాగంగా ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికులను ప్రశ్నించినప్పుడు, వారు ఎక్కడ పనిచేస్తున్నారు,ఎవరి వద్ద నివసిస్తున్నారు, ఎవరి ఆధ్వర్యంలో పనిచేస్తున్నారు అనే వివరాలు వెల్లడించిన సందర్భంలో, ఆ కార్మికుల వివరాలు పోలీస్ స్టేషన్ రికార్డుల్లో లేనట్లయితే సంబంధిత యజమాని, కాంట్రాక్టర్ లేదా బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోబడునను కావున ప్రతి ఒక్కరూ పోలీస్ వారికి సహకరించవలనని మంత్రాలయం సీఐ తెలియజేశారు.

# హస్తినాపురంలో 'మల్లాస్ బ్రెయిన్ అండ్ స్పైన్ సెంటర్' ఘనంగా ప్రారంభం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మే 11):**

ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ నాగార్జున సాగర్ హైవే పక్కన హస్తినాపురంలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'మల్లాస్ న్యూరో సెంటర్ – బ్రెయిన్ అండ్ స్పైన్ సెంటర్' సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ.. పెరుగుతున్న మానసిక ఒత్తిడి, జీవనశైలి మార్పుల వల్ల నరాల సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. హస్తినాపురం వంటి ప్రాంతాల్లో అత్యాధునిక సాంకేతికతతో కూడిన న్యూరో సెంటర్ అందుబాటులోకి రావడం హర్షణీయమని, స్థానిక ప్రజలకు మెరుగైన వైద్య సేవలు తక్కువ దూరంలోనే లభిస్తాయని" ఆయన పేర్కొన్నారు. వైద్యులు సేవా దృక్పథంతో పనిచేసి రోగులకు భరోసా కల్పించాలని ఆయన కోరారు. ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ మరియు కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ మర్రి సాయి కిరణ్ రెడ్డి మాట్లాడుతూ.. నాడీ సంబంధిత వ్యాధులతో బాధపడే రోగులకు ఒకే చోట సమగ్రమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పెరిఫెరల్ న్యూరోపతి నుండి పక్షవాతం వరకు, అలాగే తలనొప్పి, మైగ్రేన్ వంటి అన్ని రకాల సమస్యలకు ఇక్కడ అత్యాధునిక చికిత్స అందుబాటులో ఉంటుందని ఆయన వివరించారు. తనతో పాటు న్యూరో టెక్నీషియన్లు, విజిటింగ్ సైకియాట్రిస్ట్, సైకాలజిస్ట్, ఫార్మసిస్ట్ మరియు ఫిజియోథెరపిస్ట్‌లతో కూడిన అనుభవజ్ఞులైన బృందం రోగులకు నిరంతరం సేవలందిస్తుందని తెలిపారు. వైద్య సేవలతో పాటు సామాజిక బాధ్యతగా స్థానిక కాలేజీలు, సిటీ క్లబ్‌లలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు క్యాంప్‌లు నిర్వహిస్తామని డాక్టర్ సాయి కిరణ్ రెడ్డి వెల్లడించారు. అత్యవసర పరిస్థితుల్లో పక్షవాతం వచ్చిన వారికి అందించే 'థ్రోంబోలిసిస్' చికిత్స ఇక్కడ 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఆయన తెలియజేశారు. హస్తినాపురం, బిఎన్ రెడ్డి నగర్, మన్నేగూడ, ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ సాయికిరణ్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత సామ రంగారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత ముద్ద గౌని రామ్ మోహన్ గౌడ్, స్థానిక కార్పొరేటర్లు మొద్దు లచ్చి రెడ్డి, రాగుల వెంకటేశ్వర రెడ్డి, బానోతు సుజాత నాయక్, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పలు పార్టీల నాయకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి.





**జయశంకర్ భూపాలపల్లి.మే 11,**

**నీలగిరి వార్త**

సమస్యను పరిష్కరించాలని ప్రజలు ప్రజావాణిలో చేసిన దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిద ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 65 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. ప్రజలు నుండి స్వీకరించిన సమస్యల దరఖాస్తులు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకో వాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దరఖాస్తును అధికారులు వ్యక్తి గతంగా పరిశీ లించాలని సంబంధిత శాఖలకు వెంటనే ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. ప్రజలకు సమయపాలనతో సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. ప్రభుత్వ మార్గ దర్శకాల మేరకు అందిన ప్రతి దర ఖాస్తును ప్రజావాణి పోర్టల్‌లో తప్పని సరిగా నమోదు చేయాలని సూచించారు. దరఖాస్తు దరఖాస్తుదారునికి రశీదు అందజేయాలని, తద్వారా సమస్యల పరిష్కారం పట్ల పారదర్శకత నెలకొల్పాలని ఆదేశించారు. అదేవిధంగా, దరఖాస్తు పరిష్కారానికి సంబంధించి శాఖల అధికారులు తీసుకున్న చర్యల వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజావాణి ద్వారా అందిన ప్రతి వినతిని ప్రాధాన్యంగా తీసుకుని, నిర్దిష్ట కాలపరిమితిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిష్కారం లో ఆలస్యం జరిగితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, శ్రీమతి విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భిక్కనూరులో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

భిక్కనూరు పట్టణంలోని ఎస్.వి గార్డెన్‌లో భిక్కనూరు మండల యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది.
ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు.
ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులకు నియామక పత్రాలను షబ్బీర్ అలీ చేతుల మీద, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ అందజేశారు.ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ,యువజన కాంగ్రెస్ అనేది కేవలం ఒక రాజకీయ విభాగం మాత్రమే కాదని, భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసే పాఠశాల అని పేర్కొన్నారు. దేశంలో మరియు రాష్ట్రంలో ఎన్నో గొప్ప నాయకులు యువజన కాంగ్రెస్ నుంచే ఎదిగారని గుర్తు చేశారు.తాను యువజన కాంగ్రెస్‌లో పనిచేసిన రోజులను గుర్తు చేసుకుంటూ, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నామని తెలిపారు. అసెంబ్లీలోకి చొచ్చుకెళ్లిన ఉద్యమంలో పాల్గొన్నందుకు నెలరోజుల పాటు జైలుశిక్ష అనుభవించానని, కానీ ప్రజల కోసం చేసిన ఆ పోరాటమే తన రాజకీయ జీవితానికి బలమైందని చెప్పారు. కేవలం 30 సంవత్సరాల వయసులోనే మంత్రి అయ్యానంటే దానికి కారణం యువజన కాంగ్రెస్‌లో చేసిన పోరాటాలేనని వివరించారు. ఈరోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా యువజన కాంగ్రెస్ నాయకుల పోరాటాలను గుర్తు చేసుకుంటున్నారని, పోరాట స్ఫూర్తి ఉన్న వారికే రాజకీయ భవిష్యత్తు ఉంటుందని అన్నారు. యువత ఎప్పుడూ ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రతిపక్షాల అవినీతి, ప్రజావ్యతిరేక విధానాలపై ధైర్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే యువత పాత్ర అత్యంత కీలకమని, ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలు ఏర్పాటు చేసి పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. యువత ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. కష్టపడి పనిచేసే వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ గుర్తింపు ఇస్తుందని, భవిష్యత్తులో రాజకీయ అవకాశాలు కూడా కల్పిస్తుందని తెలిపారు.రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ ఇలియాస్ మాట్లాడుతూ,యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. యువజన కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మధుసూదన్ మాట్లాడుతూ ,నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలను ఏర్పాటు చేసి యువతను కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కైలా శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఉమా శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్,ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్ , మహేందర్ రెడ్డి, తిరుమల గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, పట్టణ మరియు మండల అధ్యక్షులు,ఐరేని సందీప్ , శ్రీనివాస్ , రాజ గౌడ్ , నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, డిసిసి ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ , రాజ బాబు గౌడ్, విజయ్, నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ అధ్యక్షులువెంకటేష్, అజ్మత్, మహేష్, హనుమాన్ల రామ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, నాగేంద్ర వర్మ, సమరసింహారెడ్డి, రాజారెడ్డి, మరియు యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ మండలాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడలో ఘనంగా ప్రారంభమైన విద్యా వారోత్సవాలుపీఎం శ్రీ బాలికల ఉన్నత పాఠశాలలో వేసవి శిబిరాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్
ప్రతి ఒక్కరికి కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనేది ప్రజా ప్రభుత్వం లక్ష్యం అని అందుకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు పోతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు..సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రాణాలిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలలో బాగంగా వేములవాడ పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాలలో విద్య వారోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై పాఠశాలలో వేసవి శిబిరాలను (ాబఎఎవతీ ఝుఎజూం) లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు తెలంగాణ పబ్లిక్ స్కూల్ మోడల్ పాఠశాల నిర్మాణం చేపడుతుందని అన్నారు..తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఒకే క్యాంపస్‌లో విద్య అందిస్తున్నారు.పూర్తిస్థాయి ఆంగ్ల మాధ్యమ బోధన ఉండటం వల్ల కార్పొరేట్ స్కూల్స్‌కు పోటీగా నిలుస్తోందన్నారు..ఆధునిక డిజిటల్ క్లాస్‌రూమ్స్, స్మార్ట్ ల్యాబ్స్, మంచి మౌలిక వసతులు ఏర్పాటు చేశారు.ఇంటర్నేషనల్ స్కూల్ తరహాలో క్యాంపస్ అభివృద్ధి చేయడం ఈ స్కూల్‌కు పెద్ద ఆకర్షణగా మారిందన్నారు..విద్యతో పాటు క్రీడలు, వ్యక్తిత్వ వికాసం, టెక్నాలజీ ఆధారిత అభ్యాసంపై కూడా ప్రత్యేక దృష్టి పెడుతున్నారు.ఈ స్కూల్‌ను తెలంగాణ ప్రభుత్వం కార్పొరేట్ స్థాయి ప్రభుత్వ విద్యకు నమూనాగా అభివృద్ధి చేస్తోందన్నారు..విద్య వారోత్సవాల ద్వారా ప్రభుత్వం చేపట్టిన వినూత్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతోందన్నారు నేటి నుండి మే 25 వరకు కొనసాగే వేసవి శిబిరాల్లో విద్యార్థులకు కోడింగ్, కళలు, క్రీడలు, యోగా మరియు వ్యక్తిత్వ వికాసం వంటి అంశాల్లో శిక్షణ ఇస్తారని, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# విద్యతోనే వికాసం జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత

## ఎస్ కె ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జగిత్యాలలో విద్యా వారోత్సవాలు.

**జగిత్యాల జిల్లా ప్రతినిధి : నీలగిరి వార్త: మే 11 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిర్వహిస్తున్న “తెలంగాణ విద్యా వారోత్సవాలు” ల సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ ఎస్ కే ఎన్ ఆర్ కళాశాలలో విద్యా వారోత్సవాలలో భాగంగా తొలి రోజు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ. అశోక్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం విద్యార్థుల్లో నూతనో త్సాహాన్ని నింపింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత హాజరై మాట్లా డుతూ... విద్య, విజ్ఞానం, సృజనాత్మకత కలయికగా నిర్వహించిన అడ్మిషన్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం కళాశా లలో విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపడంతో పాటు విద్యా వారోత్సవాలకు ఆకర్షణీయ ఆరంభంగా నిలవడమే కాకుండా, నాణ్యమైన విద్య ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొ న్నారు. జగిత్యాల19వ వార్డు కౌన్సిలర్ ఏనుగుల లావణ్య - రాజేందర్ మాట్లాడుతూ... విద్యార్థులు విద్యతో




పాటు సామాజిక బాధ్యతను కూడా అలవరు చుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఏ అశోక్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు, ప్రభుత్వ కళాశాలల్లో కల్పిస్తున్న ఆధునిక సౌకర్యాలు విద్యార్థులకు కొత్త అవకా శాలను అందిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యా పకులు ప్రొఫెసర్ ఏ శ్రీనివాస్, సాయి మధుకర్, గోవర్ధన్, సురేందర్, శ్రీని వాస్, రజిత, కవిత, మహేష్, నరేష్, ప్రమోద్, విద్యార్థులు, ఎన్సిసి, ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు, తదితరులు పాల్గొ న్నారు.

# కన్నాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డిజిటల్ ఎడ్యుకేషన్ బోర్డులు ప్రారంభం

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త: మే 11:**

మంథని మండలం కన్నాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్మైల్ ఫౌండేషన్ ఎన్జీవో సౌజన్యంతో స్కూలుకు అందించబడిన ఎల్జి టీవీ డిజిటల్ ఎడ్యుకేషన్ బోర్డు లను గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గట్టయ్య మాట్లాడుతూ డిజిటల్ విద్యా ద్వారా విద్యార్థులకు సహకరించిన స్మైల్ ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ప్రధానోపాధ్యాయులు నలుమాసు హరిప్రసాద్ మాట్లాడుతూ తరగతి గదిలోనే విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచం మొత్తం చూపించడానికి డిజిటల్ విద్యా విధానం ఉపయోగపడుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు వంగల కీర్తన, పాఠశాల ఉపాధ్యాయులు రాధిక, సావిత్రి, శ్రీలత ,వెంకటేశ్వర్లు, సంపత్ , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంథని మధునయ్య విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఎగ్లాస్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపు ప్రారంభం

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త: మే 11:**

మంథని మండలం ఎగ్లాస్ పూర్ గ్రామంలోని పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎగ్లాస్ పూర్ గ్రామ, పరిసర ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన సమ్మర్ క్యాంప్ ను,గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్మించిన వాకింగ్ ట్రాక్ ను సోమవారం గ్రామ సర్పంచ్ బొడ్డు రజిత శ్రీనివాస్, మండల విద్యాధికారి దాసరి లక్ష్మి, పాఠశాల హెచ్ఎం జి జ్యోతి ల చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సమ్మర్ క్యాంపులో ఆటలు, నృత్యాలు, పాటలు నేర్పించనున్నారు. డ్యాన్స్ మాస్టర్ కుమారి మంథని ఆకాంక్ష శర్మ పిల్లలకు నృత్యం లో శిక్షణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం మండల విద్యాధికారి ఎన్ హరిప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు వి జ్యోతి, ఎం అనిత, మంథని రాజశేఖర్, ములుకల్ల రాజశేఖర్, జె మంజుల, పిఈటి డాక్టర్ రవి దొమ్మటి, వార్డు సభ్యులు,విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ప్రజా పాలనా కార్యక్రమాలు

## -డిజిటల్ బోర్డు, కరపత్రాల ఆవిష్కరణ

**మంథని ప్రతినిధి,నీలగిరి వార్త::, మే 11:**

ప్రజా పాలనా ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఇంటర్మీడియట్ బోర్డ్ కమిషనర్ ఆదేశాల మేరకు సోమవారం మంథని ప్రభుత్వ జూనియర్ బాలికలు, బాలుర కళాశాలల్లో పలు కార్యక్రమాలు చేపట్టారు. బాలుర కళాశాలలో మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ సహేందర్ రెడ్డి,మూడో వార్డు కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్ ఐఎఫ్ఎస్సి, ఐడీపీఎస్ డిజిటల్ బోర్డులను ఆవిష్కరించి ప్రభుత్వం చేపడుతున్న వివిధ వివిధ కార్యక్రమాల గురించి వివరించారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు సాయం అందిస్తారని పేర్కొన్నారు. బాలికల కళాశాలలో ప్రిన్సిపాల్ బాలోజీ ఈ ఏడాది విద్యార్థులు సాధించిన మార్కులతో ముద్రించిన కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమాల్లో బాలుర ఇన్చార్జి ప్రిన్సిపల్ రాజ్ కుమార్ ,అధ్యాపక , అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.






# బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలి

## -భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్

**మంథని ప్రతినిధి, నీలగిరి వార్త:, మే 11:**

బిజెపి పార్టీ నాయకుడు, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని భూపాలపల్లి మాజీ జడ్పీ చైర్మన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ డిమాండ్ చేశారు. సోమవారం మంథని పట్టణంలోని రాజా గృహలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జక్కు శ్రీహర్షిని రాకేష్ పాల్గొని మాట్లాడారు. మైనర్ బాలికపై అత్యాచారయత్నం చేసిన బండి సంజయ్ కుమారుడు బండి భగీరథను కాంగ్రెస్ ప్రభుత్వం కాపాడుతుందన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకటై మహిళలకు తీరని అన్యాయం చేస్తున్నాయన్నారు. మహిళలకు అండగా ఉంటామని, రక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఇద్దరు కలిసి ఆ మైనర్ బాలిక కుటుంబాన్ని నాశనం చేయాలని చూస్తున్నారన్నారు. అందులో భాగంగానే భగీరథను అరెస్టు చేయకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. భగీరథను అరెస్టు చేయకుంటే బిఆర్ఎస్ పార్టీ తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు తగరం సుమలత శంకర్ లాల్, మంథని నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు గీతా బాయి, మహిళ నాయకురాళ్ళు పుప్పాల భాగ్యలక్ష్మి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# పాలిటెక్నిక్ ఆలమ్నీ బిల్డింగ్ నిర్మాణానికి సాంకేతిక విద్యాశాఖ అనుమతి.





## మంజూరు పత్రాలు అందుకున్న ఓఎస్ఏ అధ్యక్షులు ఇ.వి. శ్రీనివాస్ రావు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ పూర్వ విద్యార్థుల సంఘం ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం సోమవారం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా, మార్చి 29న నిర్వహించిన ప్లాటినం జూబ్లీ వేడుకలకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు సహకరించిన ప్రతి ఒక్కరికీ సంఘం తరపున హృదయపూర్వక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు. అలుమ్ని భవనం నిర్మాణం కోసం కళాశాల ప్రాంగణంలో 4.6 గుంటల స్థలాన్ని సాంకేతిక విద్యాశాఖ అనుమతితో కళాశాల ప్రిన్సిపాల్ పి. శ్రీనివాస్ పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు ఇ.వి. శ్రీనివాస్ రావు సంఘ సభ్యులకు అధికారికంగా అందజేశారు. అలుమ్ని సంఘానికి స్థలం కేటాయించినందుకు సంఘ సభ్యులు కళాశాల ప్రిన్సిపాల్ కి, సాంకేతిక విద్యాశాఖ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ స్థలంలో త్వరలో అలుమ్ని భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు సమావేశంలో నిర్ణయించారు. ఆలమ్ని భవనాన్ని అద్భుతంగా నిర్మించుకునుటకు పూర్వ విద్యార్థులందరూ సహకరించాలని ఎగ్జిక్యూటివ్ కమిటీ తరుపున విజ్ఞప్తి చేసారు. అనంతరం, ఇటీవల ఈసెట్ ఆంధ్రప్రదేశ్ ప్రవేశ పరీక్ష ఫలితాలలో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన కళాశాల విద్యార్థులను పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సమావేశం అనంతరం, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులంతా కలిసి సాంకేతిక విద్యాశాఖ ఆలమ్నీ బిల్డింగ్ నిర్మాణంకొరకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఇ.వి.శ్రీనివాస్ రావు, ప్రధాన కార్యదర్శి మేకల అక్షయ్ కుమార్, కోశాధికారి ఆనంద్ కుమార్, ఉపాధ్యక్షులు బొద్దిరెడ్డి సతీష్ రెడ్డి, ఈ శ్రీనివాస్ రావు, సహాయ కార్యదర్శులు మహేందర్, వసంత్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ శశి, సంఘ వ్యవస్థాపక సభ్యులు, ముఖ్య సలహాదారులు టీఎన్ స్వామి, ప్రకాశ్, మధుసూధన్ రావు, కార్యవర్గ సభ్యులు శ్యామ్ కుమార్, అంబాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో విషాదం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

డిప్యూటీ తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్ కి గుండెపోటు. ఆఫీసులోనే కుప్పకూలి పడిపోయిన శ్రీనివాస్ హుటాహుటిన ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి. విధి నిర్వహణలో ఉండగానే ప్రాణాలు కోల్పోవడంతో రెవెన్యూ సిబ్బందిలో విషాదఛాయలు.



## రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో.

# శివనగర్‌లోని పల్లవి హాస్పిటల్‌లో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ అధ్యక్షులు మదూరు గణేష్, కార్యదర్శి పొన్న హరినాథ్, కోశాధికారి బండారు కుమారస్వామి సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ 48వ సేవా కార్యక్రమాలలో భాగంగా జరిగింది. దాతలు పాలారపు కృష్ణమూర్తి, రావికంటి అశోక్, ఇరుకుల్ల నాగేశ్వరరావు సహకారంతో దివ్యాంగులు బానోతు రవి, శ్రీనివాస్ రాజులకు సుమారు ?50,000 విలువైన ట్రై సైకిళ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల వరంగల్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన ౹అ చకిలం ఉపేందర్ ని, అలాగే రామ్‌కీ విల్లా ఓనర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన ౹అ బేతి అశోక్ బాబు గారిని రోటరీ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. చకిలం ఉపేందర్ మాట్లాడుతూ, ప్రజలకు కష్టసుఖాలలో న్యాయపరంగా అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరి కృష్ణమూర్తి, చిన్నాల సత్యనారాయణ, పోరండ్ల రత్నాకర్, సదానందం, శ్రీరామ్, రవీందర్ ప్రసాద్, కిరణ్ కుమార్, మొగిలి చంద్రమౌళి, సురేష్ తదితర రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన రోటరీ క్లబ్ సభ్యులకు దివ్యాంగులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.




# నగరాభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి.

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి.

## హార్టికల్చర్, పారిశుద్ధ్యం, రోడ్లు, డ్రైనేజీలు, రంగసముద్రం అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

నగరాభివృద్ధి పనులలో మరింత వేగం పెంచి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టర్ జీడబ్ల్యూఎంసీ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ వాజ్‌పాయి సోమవారం నగరంలోని పలు అభివృద్ధి, పారిశుద్ధ్య, హార్టికల్చర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. మొదటగా నాయుడు పెట్రోల్ బంక్ నుంచి మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ వరకు సెంట్రల్ మీడియన్‌లో నాటిన మొక్కలు, వాటి నిర్వహణను కలెక్టర్ పరిశీలించారు. వేసవి తీవ్రత దృష్ట్యా మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు పోస్తూ, కలుపు మొక్కలను తొలగించి సమర్థవంతంగా సంరక్షించాలని అధికారులను ఆదేశించారు. నగర సుందరీకరణలో హార్టికల్చర్ విభాగం కీలక పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం మట్టేవాడ, రామన్నపేట, లక్ష్మీపురం ప్రాంతాల్లో నిర్మించిన అంతర్గత రహదారులు, డ్రైనేజీ వ్యవస్థలను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. 26వ డివిజన్‌లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించిన కలెక్టర్, పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. వీల్ బ్యారోలను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకుంటూ సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. నగర పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఉర్సుగుట్ట వద్ద ఉన్న రంగసముద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న ఫోర్‌షోర్ బండును తనిఖీ చేశారు. ఇరిగేషన్ మరియు పబ్లిక్ హెల్త్ శాఖల అధికారులు సంయుక్తంగా జాయింట్ ఇన్‌స్పెక్షన్ నిర్వహించాలని ఆదేశించారు. రంగసముద్రం డీసిల్టేషన్ కోసం తక్షణమే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో బల్దియా ఈఈ సంతోష్ బాబు, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





## వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో.

# వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వేసవి దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీలో భాగంగా సోమవారం దాతలుగా ఇరుకుల్ల నాగేశ్వరరావు శ్రీదేవి పాల యుగంధర్ ఇరువురు వచ్చేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నాయకత్వం పాల్గొన్నారు సుమారు 1500 మందికి మజ్జిగ ఆలూ బిర్యానీ స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది. ఆ వాసవి మాత కృపా కటాక్షంతో ఈ కార్యక్రమాలు ఆర్యవైశ్యులు అన్నదండతో నిత్యం నిర్వహించడం జరుగుతుంది.



# పశువుల అక్రమ రవాణా ఇద్దరు వ్యక్తులు అరెస్ట్

అన్నపురెడ్డిపల్లి, మే 11 నిలగిరి వార్త న్యూస్

ఉదయం 08:00 గంటల సమయంలో అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో ఆవులు మరియు దూడలను అక్రమంగా రవాణా చేస్తూ కబేళాలకు తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు . అలాగే ఒక అశోక్ లేలాండ్ మినీ ట్రక్కును స్వాధీనం చేసుకున్నారు.

అరెస్టు చేసిన ఇద్దరు వ్యక్తులు ములకలపల్లి మండల పరిసర గ్రామాలలో రైతుల వద్ద నుండి 4 ఆవులు, 7 దూడలను తక్కువ ధరకు కొనుగోలు చేసి, సూర్యాపేట సంత ద్వారా హైదరాబాద్‌లోని కబేళాలకు సంబంధించిన వ్యాపారులకు అధిక ధరలకు విక్రయించేందుకు అశోక్ లేలాండ్ మినీ ట్రక్‌లో తరలిస్తుండగా, అన్నపురెడ్డిపల్లి గ్రామ శివారులో అన్నపురెడ్డిపల్లి పోలీసులు ఇద్దరిని మరియు వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అదేవిధంగా, వారిద్దరినీ బైండోవర్ చేయడం జరిగినది. పశువుల అక్రమ రవాణాకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు బైండోవర్ చేయడం జరుగుతుందని హెచ్చరించడమైనది.







# వరంగల్ పేదలకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి.

## రాష్ట్ర మంత్రి పొంగులేటికి సిపిఐ వినతిపత్రం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలో ప్రభుత్వ స్థలాలలో పేదలు వేసుకున్న ఇండ్లకు ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు కట్టించాలని సిపిఐ ప్రతినిధి బృందం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి పత్రం అందించింది. సిపిఐ జాతీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి నాయకత్వంలో సోమవారం హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని మంత్రికి తెలియ చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇళ్లస్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళు ్ళ అవుతున్నా ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు, ఇండ్లు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ ప్రతినిధి బృందంలో సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ఎస్.కె బాసుమియా,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్,జిల్లా నాయకులు ఎండి అక్బర్, ఓర్సు రాజు, తాళ్లపల్లి జాన్ పాల్,సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# రామేశ్వరంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాలు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండలం రామేశ్వరంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.ముఖ్యంగా సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనం కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు.ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసి నిజమైన అర్హులైన పేదలకు అందజేస్తున్నామని తెలిపారు.గతంలో ఎన్నో కుటుంబాలు ఇల్లు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నాయని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వారి కలలను సాకారం చేస్తోందని అన్నారు.పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో నివసించే పేదలు కూడా పట్టణాల మాదిరిగా మంచి సౌకర్యాలతో జీవించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం గృహ నిర్మాణ కార్యక్రమాలను వేగవంతం చేస్తోందన్నారు. ప్రతి పేద కుటుంబానికి ఇల్లు, విద్య, వైద్యం, ఉపాధి వంటి మౌలిక సదుపాయాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రజలు కాంగ్రెస్ పార్టీపై నమ్మకం ఉంచి అధికారంలోకి తీసుకువచ్చారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రజా సంక్షేమ పాలన అందిస్తోందన్నారు. గ్రామ స్థాయిలో ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు, గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఉమా శ్రీనివాస్, గుడుగుల శ్రీనివాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మహేందర్ రెడ్డి, తిరుమల గౌడ్, గూడెం శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, పట్టణ మరియు మండల అధ్యక్షులు ఐరేని సందీప్, శ్రీనివాస్, రాజ గౌడ్, నరేందర్ రెడ్డి, పాత రాజు, అంకం కృష్ణారావు, డీసీసీ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్, రాజబాబు గౌడ్, విజయ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్, అజ్మత్, మహేష్, హనుమాన్ల రామ్ కుమార్, ప్రభాకర్ గౌడ్, నాగేంద్ర వర్మ, సమరసింహారెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# వయోవృద్ధులకు ఆరోగ్య యోగా శిబిరం..

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాల మైదానంలో వయోవృద్ధుల కోసం సోమవారం నిర్వహించిన యోగ, ఆరోగ్య శిక్షణ కార్యక్రమంలో మందమర్రి ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ ఉద్యోగులు, కార్మికులు ఉద్యోగ విరమణ అనంతరం ఆరోగ్యంగా ఉంటేనే ఆనందంగా జీవనం సాగుతుందని ఆస్తుల కంటే ఆరోగ్యం చాలా విలువైనదని అన్నారు. ఆసనాలు శారీరక భంగిమలు, శ్వాస నియంత్రణ మానసిక, శారీరక ఆరోగ్యాన్ని పెంచే యోగ ప్రక్రియలు అన్నారు. ఈ మూడు నెలల పాటు జరిగే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏరియాలో ఫిజియోథెరపీ కేంద్రం నిర్మాణం చేశామని, మైదానంలో వాకింగ్ ట్రాక్, గేట్ ఏర్పాటు చేయడం జరిగిందని కార్మికుల సంక్షేమానికి అవసరమైన అన్ని సదుపాయాలను కల్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు, యోగా గురువులు కొంపెల్లి రమేష్, బర్ల సదానందం, వాసాల శంకర్, మెల్లి వీరన్న, గంప అనిల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# విద్యా వారోత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల తొలి రోజు కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం పాల్వంచ మండలం భవానిపేట్ తాండా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యా వారోత్సవాల సందర్భంగా నిర్వహించనున్న సమ్మర్ క్యాంప్ ఈ నెల 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కేజీబీవీ విద్యార్థినులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభ, నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం విద్యా రంగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల భవిష్యత్‌కు బలమైన పునాది వేయడంలో కీలక పాత్ర పోషించాలని అన్నారు.విద్యార్థినులు నాణ్యమైన విద్యను అందిపుచ్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్య కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నైపుణ్యాభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, నాణ్యమైన బోధన అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు.విద్యా వారోత్సవాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను తిలకించి అభినందించారు.ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ జయరాజ్ పాల్వంచ తాసిల్దార్ జనార్ధన్. డిఎల్పిఓ శ్రీనివాస్. ఎంఈఓ ప్రిన్సిపల్ మహిషా. డి ఈ సి ఓ సుకన్య సంబంధిత శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంత్యుత్సవము మరియు సువర్చలా సమేత పంచముఖ వీరాంజనేయ స్వామి వారి కల్యాణ మహోత్సవము

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



తెలంగాణ కాణిపాక వరసిద్ధి వినాయకుడిగా భక్తులందరిచేత కొలువబడుతున్న మన కామారెడ్డి పట్టణము పశ్చిమ హౌసింగ్ బోర్డ్ కాలనీ(శివపురము)లో గల శ్రీ సంకష్టహర మహాగణపతి క్షేత్రములో కొలువుదీరిన శ్రీ పంచముఖ వీరాంజనేయ స్వామి వారికి మరియు భక్తాంజనేయ మూర్తికి హనుమాన్ జయంత్యుత్సవమును పురస్కరించుకొని తేది:12-05-2026 మంగళవారము రోజున ఉదయము 7 గంటల నుండి 10 గంటల వరకు గర్భాలయములో కొలువైన పంచముఖ వీరాంజనేయ స్వామి వారికి అర్చక స్వాములచేత మన్యుసూక్త పూర్వకముగా విశేష ఫలపంచామృతాభిషేకము, సింధూర పూజ తదనంతరము 10 గంటల నుండి భక్తులచేత కల్యాణ ఉత్సవమూర్తులకు సామూహిక అభిషేక సింధూర విలేపిత పూజ వైభవముగా జరుగును.మరియు సాయంకాలము 6 గంటల నుండి రాత్రి 9 గంటల సువర్చలా సమేత పంచముఖ వీరాంజనేయ స్వామి వారి కల్యాణ మహోత్సవము జరుగును.కావున భక్తమహాశయులు పై కార్యక్రమాలలో పాల్గొని భగవత్ కృపకు పాత్రులు కాగలరు.యజ్ఞం సంపత్కుమార శర్మ(ప్రధానార్చకులు) మరియు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

# రైతులను మోసగిస్తున్న రైస్ మిల్లర్లపై చర్యలు తీసుకోవాలి

## వరి కొనుగోలు కేంద్రాల్లో రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ డిమాండ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కలెక్టర్ కు మెమోరాండం. నేటికీ వరి కొనుగోలు ప్రారంభం కానీ గ్రామాలలో వెంటనే కొనుగోలు ప్రారంభించి,గన్ని బ్యాగులు,లారీల కొరత లేకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలి.తరుగు పేరుతో రైస్ మిల్లుల దోపిడిని అరికట్టి,ధాన్యం అమ్మిన 24 గంటల్లోపే రైతు అకౌంట్లో డబ్బులు జమ చేయాలి. సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా.అనంతరం జిల్లాలో రైతుల ఎదుర్కొంటున్న 9 డిమాండ్లపై జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాన్ని అందజేసిన సిపిఎం నేతలు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట్ గౌడ్, మోతిరాం నాయక్ ,కొత్త నర్సింహులు జిల్లా నాయకులు దొడ్లేమోహన్ , గంగారెడ్డి, శేఖర్, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.



# మత పెద్దలతో ఏసీపీ కిరణ్ కుమార్ సమావేశం.

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి**

రానున్న బక్రీద్ పండుగను మత సామరస్యంతో, శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. మందమర్రి పట్టణంలోని సర్కిల్ పోలీస్ కార్యాలయంలో సిఐ పారాస రమేష్ అధ్వర్యంలో సోమవారం దేవాపూర్, కాసిపేట, మందమర్రి, రామక్రిష్ణ పూర్ ప్రాంతాలకు చెందిన మాంసం విక్రయదారులు, గో రక్షక దళ సభ్యులు, వెటర్నరీ వైద్యులు, మున్సిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ల, పలువురు మత పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న బెల్లంపల్లి ఏసీపీ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నిబంధనల ఉల్లంఘన చేయరాదని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ నిషిద్ధ జంతువులను వధించకూడదని, చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఏసిపి కిరణ్ కుమార్ హెచ్చరించారు. వధించే జంతువులకు వెటర్నరీ వైద్యుల ద్వారా తప్పనిసరిగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ధృవీకరణ పత్రం పొందాలని సూచించారు. పారిశుధ్యం పై నిర్లక్ష్యం వద్దు అంటూ దుర్గంధాన్ని వెదజల్లే జంతు వ్యర్థాలను రోడ్ల పై వేయకుండా మున్సిపల్ నిబంధనల ప్రకారం పారవేయాలి అని శానిటరీ ఇన్‌స్పెక్టరుకు మరియు నిర్వాహకులకు ఆదేశాలిచ్చారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, స్వయంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని గోరక్షక సభ్యులకు సూచించారు. ఈ సమావేశంలో మందమర్రి సిఐ రమేష్, ఎస్ఐ నరేష్ పాల్గొన్నారు.



# అనిల్ కుమార్ కు ఉత్తమ జాతీయ జర్నలిస్ట్ అవార్డు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

పత్రికారంగంలో విశిష్ట సేవలు అందించిన కరీంనగర్ తెలుగు వార్త బ్యూరో అనిల్ కుమార్‌కు "ఉత్తమ జాతీయ జర్నలిస్టు అవార్డు" లభించింది. దేశవ్యాప్తంగా సామాజిక సమస్యలు, ప్రజా అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన చేసిన విశ్లేషణాత్మక కథనాలను గుర్తిస్తూ ఈ అవార్డును ప్రదానం చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పలువురు ప్రజాప్రతినిధులు, జర్నలిస్టు సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు అనిల్ కుమార్‌ను అభినందించారు. నిజాయితీతో కూడిన వార్తా రచన, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో ఆయన కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ, ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ప్రజలకు నిష్పక్షపాత సమాచారాన్ని అందించడం జర్నలిస్టుల ప్రధాన ధ్యేయమని తెలిపారు. తనకు సహకరించిన సహచరులు, కుటుంబ సభ్యులు, పాఠకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# స్వాములకు మజ్జిగ , పండ్ల వితరణ

## బిజెపి నేత రావుల కిరణ్ రెడ్డి

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల కిరణ్ రెడ్డి ఆధ్వర్యంలో కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేస్తున్న ఆంజనేయ స్వాములకు సోమవారం రోజున కరీంనగర్లో మజ్జిగ, పండ్ల వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాలోజు లక్ష్మీకాంతం, రావుల సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

సుందరకాండ ఒక గొప్ప రచన అని దీనిని ప్రతి ఒక్కరూ ఏకాగ్రతతో, శ్రద్ధతో పఠించాలని, శ్రీరాముని గుణాలను అలవర్చుకోవాలని మరియు విజయం వైపు పయనించాలని ఆంజనేయులు వలె ధైర్యాన్ని, సాహసాన్ని, బలాన్ని పెంపొందించుకోవాలని మరియు ఆటంకాలను అధిగమించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి పరివారంతో, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎల్.రాజ భాస్కర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో గత ఐదు రోజులుగా వేడుకగా నిర్వహిస్తున్నటువంటి సుందరకాండ ప్రవచన జ్ఞాన యజ్ఞం ముగింపు సందర్భంగా వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో శ్రీరామచంద్ర స్వామి చిత్రపటానికి పూలమాల వేసి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. ప్రతి ఒక్కరికి జ్ఞానోదయం కలిగేలా రచించినటువంటి సుందరకాండ కావ్యాన్ని ప్రతి ఒక్కరూ అందులోని విషయాలను సంక్షిప్తంగా తెలుసుకోవడమే కాకుండా నిజ జీవితంలో సైతం వాటిని అమలుపరచాలని సూచించారు. శ్రీరాముడు అనుసరించిన విధానాలు చాలా మార్గదర్శకమే కాకుండా స్ఫూర్తి నింపుతాయని చెప్పారు

కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు సంధి తిరుపతి రెడ్డి , వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ఆలయాల కమిటీ సభ్యులుగా పాల్గొని శ్రీరాముని విశిష్టతను తెలుసుకున్నారు .






# బండి సంజయ్ రాజీనామా చేయాలి

## టి ఎ వై ఎస్ జిల్లా అధ్యక్షులు క్యాదాసి ప్రభాకర్ డిమాండ్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కార్యాలయంలో మాట్లాడుతున్న అధ్యక్షులు ప్రభాకర్ ...మైనర్ బాలికపై అత్యాచారం జరిగినట్లు వెలుగులోకి వచ్చిన ఘటనలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కుమారుడు బండి భగీరథ్ పేరు బయటకు రావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు గురిచేసే విషయం. ఈ ఘటనపై తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులుగా మేము తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ అమానుష ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కలిగిన అధికార వర్గాలకు చెందిన కుటుంబ సభ్యుల పేర్లు ఇలాంటి దారుణ ఘటనల్లో వినిపించడం సమాజానికి ప్రమాదకర సంకేతం. ముఖ్యంగా మైనర్ బాలికలపై జరుగుతున్న లైంగిక దాడులు రోజురోజుకు పెరుగుతుండటం అత్యంత ఆందోళనకర విషయం. చిన్నారుల భద్రత, మహిళల గౌరవం కాపాడటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఈ ఘటన మరోసారి స్పష్టంచేస్తోంది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ వెంటనే స్పందించి ఎటువంటి రాజకీయ ఒత్తిడులకు తావులేకుండా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టాలి. బాధిత కుటుంబంపై ఎటువంటి ఒత్తిళ్లు లేకుండా వారికి పూర్తి రక్షణ కల్పించాలి. నిందితులు ఎంతటి రాజకీయ, ఆర్థిక, సామాజిక ప్రభావం కలిగిన వారైనా చట్టం ముందు అందరూ సమానమే అనే సూత్రాన్ని ప్రభుత్వం నిరూపించాలి. మహిళా, బాలల రక్షణ కోసం కఠిన చర్యలు తీసుకోవాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ద్వారా కేసును వేగంగా విచారించి బాధితురాలికి త్వరితగతిన న్యాయం చేయాలని మేము డిమాండ్ చేస్తున్నాము. తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఎప్పటికీ అణగారిన వర్గాలు, మహిళలు, చిన్నారుల హక్కుల



పరిరక్షణ కోసం పోరాడుతూనే ఉంటుంది బాధితురాలికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది. సమాజంలోని ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా స్పందించి బాధితురాలికి అండగా నిలవాలని కోరుతున్నాము. నిందితులపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలి. బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించాలి. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసు విచారణ చేపట్టాలిమహిళలు, చిన్నారుల రక్షణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి, కార్యక్రమం లో రాష్ట్ర ప్లానింగ్ కమిటీ చైర్మన్ గజ్జల ఆనంద్ రావు, జిల్లా మహిళ అధ్యక్షులు కొంద్ర స్వరూప ,జిల్లా ప్రధానకార్యదర్శిలు, మైసని మనోహర్, మానాలా నారాయణ,జిల్లా ఉపాధ్యక్షులు తప్పట్ల అంజయ్య ,జిల్లా కోశాధికారి బీమరపు సతీష్ , అధికార ప్రతినిధి గడ్డం నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో మహిళలకు 33% రిజర్వేషన్లు కీలకమైన మైలురాయి

## రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ తీసుకువచ్చిన మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ వైఖరిని నిరసిస్తూ సోమవారం హైదరాబాద్ , ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద మహాధర్నా నిర్వహించారు. భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకువచ్చిన చారిత్రాత్మక 'నారీ శక్తి వందన్ అధినియం' (మహిళా రిజర్వేషన్ బిల్లు) పట్ల మా 'రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)' సంపూర్ణ మద్దతును ప్రకటిస్తోందని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి శివ నాగేశ్వరరావు తెలిపారు. చట్టసభల్లో మహిళలకు 33% వాటా కల్పించడం అనేది దేశాభివృద్ధిలో ఒక కీలక మైలురాయి అని అన్నారు. భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుకన్న మహిళా సాధికారతను నిజం చేస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం చారిత్రాత్మకమైన 'మహిళా రిజర్వేషన్ బిల్లు'ను తీసుకురావడం జరిగిందన్నారు. చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పిస్తూ మోడీ తీసుకున్న ఈ నిర్ణయం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ పరిణామం. ఇది మహిళా లోకానికి దక్కిన గొప్ప అదృష్టంగా మా పార్టీ భావిస్తోంది. అయితే, మహిళలకు ఇంతటి గొప్ప మేలు జరుగుతుంటే, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే, వారి మిత్రపక్షాలు ఈ బిల్లు పట్ల వ్యవహరించిన తీరు, వారి వ్యతిరేక వైఖరి అత్యంత విచారకరమని అన్నారు. ఇది ఆ పార్టీకి మహిళల పట్ల ఉన్న చిత్తశుద్ధి లేమిని తెలియజేస్తోందని విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఎన్డీయే భాగస్వామ్య పక్షమైన మా 'రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా (అథవాలే)' జాతీయ అధ్యక్షులు, కేంద్ర మంత్రి రాందాస్ అథవాలే ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఈ బిల్లుకు అనుకూలంగా నిర్వహించిన ధర్నాలో శివ




నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పస్తుతం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, మహిళా బిల్లు పట్ల అవలంబించిన వ్యతిరేక విధానాలను అట్టడుగు వర్గాల ప్రజలకు, మహిళలకు తెలియజేయడమే లక్ష్యంగా, మా నాయకులు పేరం శివ నాగేశ్వరరావు గౌడ్ ఆధ్వర్యంలో ఈ నిరసన, మద్దతు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టడం జరిగింది. ఈ ధర్నా ద్వారా మహిళా రిజర్వేషన్ బిల్లు ఆవశ్యకతను, మోడీ కి మా పూర్తి మద్దతును బహిరంగంగా తెలియజేస్తున్నాము. ఈ ధర్నాకు రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ నాయకులు డాక్టర్ సంఘం శ్రీధర్, రాష్ట్ర నాయకులు దాచారపు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు గడ్డి రవికుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఆర్పీ నీల, పొలిటికల్ ఉమెన్స్ అధ్యక్షులు గంగాపురం పద్మ, జగన్నాథం రాజిరెడ్డి, అసేంట్ ఓనర్ సెక్రెటరీ ఎన్ ఆర్ సి రాజు, ఏఐఆర్ఆర్టీ సెక్రెటరీ నర్సింగ్ రావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సాంబ తదితరులు పాల్గొన్నారు.

# టైపింగ్ టెస్ట్ ని రద్దు చేయాలని సిరిసిల్ల కలెక్టర్ కి వినతి.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సిరిసిల్ల ప్రజా గొంతుక. కన్వీనర్లు మల్యాల రమేష్‌పెంట మల్లిఖార్జున బొలుగం నాగరాజు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు జనవరి నెలలో కలెక్టర్ ఆఫీసు నందు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అందులో అకౌంటెంట్, డాటా అనలిస్ట్ ,డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు మే 8వ తారీఖున సిరిసిల్ల జెఎన్టీయు ఇంజినీరింగ్ కాలేజీలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహించిన తీరులో లోపాలను గమనించిన సిరిసిల్ల ప్రజా గొంతుక సంఘం ఈ పరీక్షను రద్దు చేయాలని గౌరవ కలెక్టర్ గారిని కోరుతుంది. పరీక్ష నిర్వహించిన తీరులో మేము గమనించిన లోపాలు 1) పరీక్షకు వచ్చిన అభ్యర్థుల గుర్తింపు కార్డు అడగకపోవడం :పరీక్షకు వచ్చిన అభ్యర్థులను ఒక హాల్ లో కూర్చోబెట్టి ఒక్కొక్కరిగా పిలిచి అటెండెన్స్ కొరకు సంతకాలు తీసుకున్నారు. సంతకాలు తీసుకునే సమయంలో వచ్చిన అభ్యర్థి అతడేనా కాదా అని ఎటువంటి గుర్తింపు కార్డు అడగకుండా సంతకాలు తీసుకోవడం జరిగింది. 2) పరీక్ష నిర్వాహకులకు తమలో తమకే స్పష్టత లేదు:హాలులో పరీక్ష నిర్వహణ చూసి గందరగోళంకి గురి అయిన ఒక అభ్యర్థి మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎలా టెస్ట్ నిర్వహిస్తారు అని అడిగాడు. దానికి మూడు పోస్ట్ లకు మూడుసార్లు కంప్యూటర్ టెస్ట్ ఉంటుంది అని నిర్వహకుల్లో ఒకరు సమాధానం ఇచ్చారు. తరువాత వచ్చిన వెలిఫేర్ ఆఫీసర్ లక్ష్మీరాజం అన్నిటికీ కలిపి ఒకే టెస్ట్ ఉంటది అని స్పష్టం చేసాడు.

3) ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న కంప్యూటర్లను పరీక్షకు ఉపయోగించడం: ప్రతీ అభ్యర్థికి ఒక ప్రశ్నపత్రం ఇచ్చి వాటిని కంప్యూటర్ లో వర్డ్ లో , ఎక్సెల్ లో టైప్ చేయమని అన్నారు. కానీ కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ కనెక్షన్ తొలగించడం మర్చిపోయారు. మొబైల్ తీసుకురావద్దు అని చెప్పారుగానీ మొబైల్స్ విషయంలో ఎటువంటి చెకింగ్ చేయలేదు. ప్రశ్న పత్రాన్ని చేతులో పెట్టుకుని కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ సహాయంతో 40 నిమిషాల్లో చేసే టైపింగ్ ని '5' నిమిషాల్లో క్రియేట్ చేయవచ్చు. కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ తొలగించకపోవడం పెద్ద పొరపాటుగా చూస్తున్నాం. గతంలో గోశాలకు సంబంధించిన ఇంర్వ్యూ లో అభ్యర్థికి మేసేజ్ ద్వారా ముందస్తు సమాచారం అందింది. ఈ పరీక్ష విషయంలో అభ్యర్థులకు ఒక్కొకరికి కాల్స్ చేసి సెంటర్ చెప్పడం జరిగింది. నిర్వాహకులు మొబైల్ కాల్ లో సరి అయిన కమ్యూనికేషన్ చేయకపోవడం వలన అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. ఈ పరీక్ష నిర్వహించిన తీరును చూస్తే మొత్తం పోస్టులకు నిజంగా అర్హత ఉన్నవారినే



Dt.11/05/2026.

To

The Dstrict Collector

Rajanna Siricilla

Sub: టైపింగ్ టెస్ట్ ని రద్దు చేయాలని సిరిసిల్ల కలెక్టర్ గారికి వినతి.

జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులకు జనవరి నెలలో కలెక్టర్ ఆఫీసు నందు దరఖాస్తులు తీసుకోవడం జరిగింది. అందులో అకౌంటెంట్, డాటా అనలిస్ట్ ,డాటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులకు మే 8వ తారీఖున సిరిసిల్ల JNTU ఇంజనీరింగ్ కాలేజీలో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్ష నిర్వహించిన తీరులో లోపాలను గమనించిన సిరిసిల్ల ప్రజా గొంతుక సంఘం ఈ పరీక్షను రద్దు చేయాలని గౌరవ కలెక్టర్ గారిని కోరుతున్నాము.

పరీక్ష నిర్వహించిన తీరులో మేము గమనించిన లోపాలు...

1) పరీక్షకు వచ్చిన అభ్యర్థుల గుర్తింపు కార్డు అడగకపోవడం :

పరీక్షకు వచ్చిన అభ్యర్థులను ఒక హాల్ లో కూర్చోబెట్టి ఒక్కొక్కరిగా పిలిచి అటెండెన్స్ కొరకు సంతకాలు తీసుకున్నారు. సంతకాలు తీసుకునే సమయంలో వచ్చిన అభ్యర్థి అతడేనా కాదా అని ఎటువంటి గుర్తింపు కార్డు అడగకుండా సంతకాలు తీసుకోవడం జరిగింది.

2) పరీక్ష నిర్వాహకులకు తమలో తమకే స్పష్టత లేదు:

హాలులో పరీక్ష నిర్వహణ చూసి గందరగోళంకి గురి అయిన ఒక అభ్యర్థి మూడు పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారికి ఎలా టెస్ట్ నిర్వహిస్తారు అని అడిగాడు. దానికి మూడు పోస్ట్ లకు మూడుసార్లు కంప్యూటర్ టెస్ట్ ఉంటుంది అని నిర్వాహకుల్లో ఒకరు సమాధానం ఇచ్చారు. తరువాత వచ్చిన వెలిఫేర్ ఆఫీసర్ లక్ష్మిరాజం అన్నిటికీ కలిపి ఒకే టెస్ట్ ఉంటది అని స్పష్టం చేసాడు.

3) ఇంటర్నెట్ కనెక్టివిటీ ఉన్న కంప్యూటర్లను పరీక్షకు ఉపయోగించడం:

ప్రతి అభ్యర్థికి ఒక ప్రశ్నపత్రం ఇచ్చి వాటిని కంప్యూటర్ లో వర్డ్ లో , ఎక్సెల్ లో టైప్ చేయమని అన్నారు. కానీ కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ కనెక్షన్ తొలగించడం మర్చిపోయారు. మొబైల్ తీసుకురావద్దు అని చెప్పారుగానీ మొబైల్స్ విషయంలో ఎటువంటి చెకింగ్ చేయలేదు. ప్రశ్న పత్రాన్ని చేతులో పెట్టుకుని కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ సహాయంతో 40 నిమిషాల్లో చేసే టైపింగ్ ని '5' నిమిషాల్లో క్రియేట్ చేయవచ్చు. కంప్యూటర్ కి ఉన్న ఇంటర్నెట్ తొలగించకపోవడం పెద్ద పొరపాటుగా చూస్తున్నాం.

గతంలో గోశాలకు సంబంధించిన ఇంర్వ్యూ లో అభ్యర్థికి sms ద్వారా ముందస్తు సమాచారం అందింది. ఈ పరీక్ష విషయంలో అభ్యర్థులకు ఒక్కొకరికి కాల్స్ చేసి సెంటర్ చెప్పడం జరిగింది. నిర్వాహకులు మొబైల్ కాల్ లో సరి అయిన కమ్యూనికేషన్ చేయకపోవడం వలన అభ్యర్థుల్లో గందరగోళం నెలకొంది. ఈ పరీక్ష నిర్వహించిన తీరును చూస్తే మొత్తం పోస్టులకు నిజంగా అర్హత ఉన్న వారినే ఎంపిక చేస్తార అని సందేహాలు కలుగుతున్నాయి. కావున కలెక్టర్ గారు పరీక్ష నిర్వహించిన తీరును పరిశీలించి ఈ పరీక్షను రద్దు చేయవల్సిందిగా కోరుతున్నాము.

COLLECTOR OFFICE
11 MAY 2026
RAJANNA SIRICILLA DIST.

ఇట్లు
కన్వీనర్లు
సిరిసిల్ల ప్రజా గొంతుక
(9666444041) M Ramesh
(M.Vijay 8096969613)

ఎంపిక చేస్తార అని సందేహాలు కలుగుతున్నాయి. కావున కలెక్టర్ గారు పరీక్ష నిర్వహించిన తీరును పరిశీలించి ఈ పరీక్షను రద్దు చేయవల్సిందిగా కోరుతున్నాము.